అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

ఆంధ్రపత్రిక

కె.వి.ఆర్.గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు తలబాధలను నివారించును

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 115 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 25-7-1958 Reg. No. M. 11186 పుటలు 7 నయాపైసలు

'మండలిప్రత్యేక సమావేశంలో అరబ్ రాజ్యాలుకూడా పాల్గొనాలి'

ఇరాక్ రిపబ్లిక్‌కు భారత పరిగణన

అమెరికా, బ్రిటన్‌లు కూడా సుముఖంగా ఉన్నట్లు సూచన

న్యూఢిల్లీ, జూలై 23: ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని నేడు భారతప్రభుత్వం గుర్తించింది.

అమెరికా, బ్రిటన్‌లు కూడా ఇరాక్ కొత్తప్రభుత్వాన్ని గుర్తించేందుకు కొంతవరకూ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాని బాగ్దాద్ కూటమిలోని ముస్లిం దేశాలైన టర్కీ, ఇరాన్, పాకిస్తాన్‌లుమాత్రం ఇందుకు పూర్తి ప్రాతికూల్యంగా ఉన్నాయని తెలుస్తోంది.

ఇరాక్ ప్రభుత్వ పరిగణనగురించి భారత విదేశాంగశాఖ ఈవిధంగా ప్రకటించింది. "ఇరాక్ క్రొత్తప్రభుత్వాన్ని గుర్తించాలని భారతప్రభుత్వం నిశ్చయించింది. ఈ నిర్ణయాన్ని ఇరాక్ క్రొత్తప్రభుత్వానికి తెలియజేశాం."

తమ ప్రభుత్వాన్ని గుర్తించవలసిందనికోరుతూ ఇరాక్ రిపబ్లిక్ కొద్దిరోజులక్రితం భారతదేశానికి లేఖ వ్రాసినవిషయం పాఠకులకు తెలిసిందే.

అమెరికా, బ్రిటన్‌ల వైఖరి

లండన్, జూలై 23: ఇరాక్‌లో ఏర్పడిన ప్రభుత్వం న్యాయబద్ధమైనదా, కాదా అనేవిషయాన్ని విడిచిపెట్టి, ఆప్రభుత్వాన్ని ప్రస్తుతానికి వాస్తవ పరిగణించడానికి అమెరికా, బ్రిటన్‌లు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాని బాగ్దాద్ కూటమిలోని మిగిలిన రాజ్యాలుమాత్రం ఇందుకు అంగీకరించడం లేదట. ఏతే, కూటమిలోని అగ్రరాజ్యాలు ఇరాక్ రిపబ్లిక్‌ను గుర్తించినప్పుడు మిగిలినదేశాలు ఇరాక్‌లో చేరడం తప్పదు.

ఇరాక్ జాతీయోద్యమం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిందికాదనీ, తిరుగుబాటులో రిపబ్లిక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసికొనడమే తమ అభిమతమనీ ఇరాక్ రిపబ్లిక్ ప్రధాని, ఉపప్రధాని చేసిన ప్రకటనలు అమెరికా, బ్రిటన్‌లకు హామీగాఉన్నాయి. ఇందువల్ల క్రొత్తప్రభుత్వాన్ని సామ్రాజ్యవాదశక్తులు కాదనలేకపోయినా, వాస్తవ పరిగణించడానికి ఈదేశాలు సుముఖంగాఉన్నాయని తెలుస్తోంది.

పశ్చిమాసియా పరిస్థితిపై పార్లమెంటు సంఘం చర్చ

న్యూఢిల్లీ, జూలై 23: పశ్చిమాసియా పరిస్థితిని గురించి పరిశీలించడానికి పార్లమెంటు విదేశాంగ వ్యవహారాల సంఘం ఈ నెల 31 న జేరిన సమావేశం అవుతున్నట్లు అధికారపక్షం నేడు ప్రకటించారు.

రెండురోజుల్లో ఇరాక్ రాజ్యాంగం ప్రకటన

కైరో, జూలై 23: ఇరాక్ రిపబ్లిక్ రాజ్యాంగాన్ని రెండురోజులలో ప్రకటిస్తారని కైరో పత్రిక వుల్ ఫుసా ప్రచురించింది. ఇరాక్ అధినేతగా అధ్యక్షుని ఏర్పాటు చేస్తారని ఈ పత్రిక బాగ్దాద్ విలేఖరి తెలియజేశాడు. శాసనాలను చేసే అధికారం మంత్రిపదానికి ఉంటుందని మంత్రివర్గ నిర్ణయాలను సార్వభౌమాధికార మండలి ఆమోదించాలనీ, ఈమండలికి ఒక అధ్యక్షుడు ఇద్దరు సభ్యులు ఉంటారని కూడా ఈ పత్రిక చెల్లడించింది.

ఇరాక్‌లో పార్లమెంటును గురించి ఎన్నికలను గురించి ఈపత్రిక ఏమీ పేర్కొనలేదు.

రిపబ్లిక్ మతరాజ్యంగా కాక, లౌకిక రాజ్యంగా ఉంటుంది. అరబ్ రిపబ్లిక్ రాజ్యాంగంలో కూడా మతప్రసక్తిలేదు.

ఇరాక్ రిపబ్లిక్‌ను అరబ్ జాతిలో భాగంగా రాజ్యాంగం పేర్కొంటూ, వ్యక్తిగత ఆస్తులకు హామీ ఇస్తుందనీ, మతభావ స్వాతంత్ర్యాలను ఇస్తుందని న్యాయ నిర్వహణశాఖ స్వతంత్రంగా వ్యవహరిస్తుందనీ స్పష్టం చేస్తుంది.

బాగ్దాద్‌లో మరో జోర్డాన్ నాయకుని హత్య

అమ్మన్, జూలై 23: ఇరాక్, జోర్డాన్ సమాఖ్యకు సంబంధించిన వ్యవహారాలను గురించి మాట్లాడడానికి బాగ్దాద్ వెళ్ళిన సమాఖ్య విదేశాంగ మంత్రి శ్రీ ఖైతీని కూడా విప్లవకారులు చంపివేశారని ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది. ఇద్దరు జోర్డాన్ మంత్రులను బాగ్దాద్‌లో చంపివేసిన్నట్లు నిన్న ప్రకటించారు.

బ్రిటన్, ఇజ్రేల్ హెచ్చరిక

టెల్ అవివ్, జూలై 23: తమ ప్రాంతం మీదుగా జోర్డాన్‌కు సరఫరాలు తీసుకువెళ్ళే విమానాలను వెడపరాదని బ్రిటిష్ ప్రభుత్వానికి ఇజ్రేల్ తెలియజేసిందని విశ్వసనీయంగా తెలుస్తోంది.

ఈ విమానాలను పంపడానికి చేసికొన్న ఒప్పందం చాలా పరిమితిమైనదనీ, అప్పటికే ఈ పరిమితి దాటిందనీ ఇజ్రేల్ తెలిపినట్లు భావిస్తున్నారు.

డెమాస్కస్‌పై గుర్తు తెలియని విమానం

డమాస్కస్, జూలై 23: గుర్తు తెలియని విమానం ఒకటి డెమాస్కస్‌పై ఎగిరిందనీ, దీనిపై సిరియా సైనికులు కాల్పులు జరిపారనీ సిరియా సైనికశాఖ ప్రతినిధి తెలిపారు. ఈ కాల్పులవల్ల విమానం లెబనాన్ సరిహద్దులవెపు పారిపోయిందని కూడా ఆయన అన్నారు.

సమితిదళాలు రాకపోతే... లెబనాన్ ప్రధాని ప్రకటన

బీరూట్, జూలై 24: ప్రస్తుతం అమెరికా దళాలు బీరూట్‌లో కేంద్రీకృతమయి ఉన్నాయనీ, సమితి సైన్యము రాకపోతే లెబనాన్ సరిహద్దులకు అమెరికన్ దళాలు వెడతాయనీ లెబనాన్ ప్రధాని సామినోవ్ అన్నారు. సరిహద్దులకు వెళ్ళేముందు తిరుగుబాటు దారుతో అమెరికన్ సైనికులు పోరాడతారా అన్న ప్రశ్నకు ఆయన సమాధానము ఇవ్వకపోయినా, అమెరికన్ దళాలు కదిలితే తిరుగుబాటుదారులు తమ ఆయుధాలను ఉపయోగిస్తారన్నారు.

శాంతిభద్రతలు లేనందున అధ్యక్షుని ఎన్నికను వాయిదా వేయవలసి వచ్చిందనీ, సెప్టెంబరు 24 లోగా ఈ ఎన్నిక జరగవచ్చునని అన్నారు. ఈ ఎన్నిక సమయంలో అమెరికన్ సైన్యం ఉండదనీ, కాని దేశంలో శాంతి ఏర్పడే వరకూ ఈ సైన్యం ఉంటుందనీ అన్నారు.

ఇక్కడి ఆరబ్ రిపబ్లిక్ రాయబారి అబుల్ హమీద్ గలీజ్‌ను 72 గంటలలోగా దేశం విడిచిపోవాలని లెబనాన్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

పాశ్చాత్యుల సూచనకు సోవియట్ సమాధానం

క్రుష్చేవ్ పరతులపై లండన్ వాషింగ్‌టన్ వర్గాల పరిశీలన

లండన్, జూలై 24: భారత ప్రధానమంత్రిని, అరబ్ రాజ్యాల ప్రతినిధులను కూడ ఆహ్వానించేట్లయితే, అగ్రరాజ్యాధి నేతలతో జరిపే భద్రతామండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా క్రుష్చేవ్ అంగీకరించారు. (ఈ ప్రతిపాదనను పశ్చిమ రాజ్యాల రాజకీయవేత్తలు కొంత అనుమానంతో పరిశీలిస్తున్నారు. ఈ సమావేశం జరుగకపోవచ్చునని కూడా కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ వివరాలు విడిగా ప్రకటింపబడినవి.)

మండలి ప్రత్యేక సమావేశాన్ని న్యూయార్క్‌లో వచ్చే సోమవారంనాడు—జులై 28 న—జరపవచ్చని కూడా ఆయనసూచించారు.

అధినేతలు ఏవిధంగా సమావేశమవుతున్నారు అన్నది ముఖ్యంగాదు. ఏదోవిధంగా త్వరలో సమావేశమై శాంతి కాపాడే నిర్మాణాత్మకమైన పరిష్కారాలు చేయడం ప్రధానమని భావించి, మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించామని, శ్రీ క్రుష్చేవ్ భారత ప్రధాని నెహ్రూకు లేఖ వ్రాశారు.

ముందుగా సమాదానరీ కుదరనిదే ఎటువంటి తీర్మానాలు పెట్టకూడ దనే సూచనను కూడా క్రుష్చేవ్ ఒప్పుకొన్నారు.

అధినేతల సమావేశంలో పాల్గొనడానికి భారతప్రభుత్వం సమ్మతించినందుకు కృతజ్ఞత తెలుపుతూ, "మండలి ప్రత్యేక సమావేశం ఏతేదీన జరిపితే బాగుంటుంది. మా మటుకు ఈనెల 28 న జరపాలని సూచిస్తున్నాం. మీ ప్రభుత్వం అభిప్రాయ మేమిటో తెలపండి" అని శ్రీ క్రుష్చేవ్ శ్రీ నెహ్రూను కోరారు.

అగ్రరాజ్యాధి నేతలతో మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి తాము సిద్ధమేనని, శ్రీ క్రుష్చేవ్, అమెరికా అధ్యక్షునికి, బ్రిటన్, ఫ్రెంచి ప్రధానులకు ఉత్తరాలు వ్రాశారు.

ఈ సంగతులన్నీ ఇవాళ మాస్కో రేడియో ప్రకటించింది.

శ్రీ ఐసెన్‌హోవర్‌కు, శ్రీ క్రుష్చేవ్ పంపిన లేఖలో ఇలా ఉంది:

"ప్రస్తుత పరిస్థితి తీవ్రంగా ఉండటం గమనించి సోవియట్ ప్రభుత్వం, అమెరికా అధ్యక్షుడు, బ్రిటన్ ఫ్రెంచి ప్రధాన మంత్రులతో భద్రతా మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి అంగీకరిస్తోంది."

వాషింగ్టన్‌లో హడావిడి

అగ్రరాజ్యాధి నేతల భద్రతా మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి శ్రీ క్రుష్చేవ్ సమ్మతించారని, మాస్కో రేడియో ప్రకటించగానే ఇక్కడ రాజకీయ వర్గాలలో హడావిడి ప్రారంభమైంది.

అంతవరకు సోవియట్ సమాధానకోసం ఎదురుచూస్తున్నవారు, మాస్కోనుంచి వార్తలు వచ్చీరావడంతోనే, ఆదరాబాదరా సమాలోచనలు మొదలు పెట్టారు.

బ్రిటన్‌లో సంతృప్తి

శ్రీ క్రుష్చేవ్ సూచించినట్లుగా భారత ప్రధాని, అరబ్ రాజ్యాల ప్రతినిధులు భద్రతా

(రేపటి పేజీ చూడుడు)

కువైత్‌లో బ్రిటిష్ సేనల సమీకరణ

నాసర్‌తో కువైత్ రాజు సంప్రదింపుల ఫలితం

బీరూట్, జూలై 24: కెన్యా, సైప్రస్‌లలోని బ్రిటిష్ సైన్యాలను కువైత్‌లో గత రెండురోజులుగా దింపుతున్నారని ఇక్కడి కువైత్ వర్గాలకు అందిన వార్తలవల్ల తెలుస్తోంది.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో కువైత్ రాజు సంప్రతింపులు జరుపుతున్న ఫలితంగా ఈ సైన్యాలను దింపుతున్నట్లు తెలిసింది. లెబనాన్‌లోని బ్రిటిషు రాయబార కార్యాలయం కువైత్‌కు ప్రయాణానుమతి పత్రాలను ఇవ్వడం పూర్తిగా నిలిపివేసింది.

శ్రీ నాసర్‌తో సంబంధాలు పెటుకోకుండా ఉండేందుకుగాను కువైత్ రాజుపై ఒత్తిడి తీసుకువచ్చేందుకే బ్రిటను ఈ సైన్యాలను దింపుతోందని కువైత్ వర్గాలవారు అంటున్నారు. కువైత్ తమచేతులనుండి జారిపోకుండా ఉండేందుకు బ్రిటన్ ఎలాంటి తీవ్ర చర్యలనైనా తీసికొనడానికి వెనుకాడదనికూడా వీరు అంటున్నారు.

ప్రపంచంలో అత్యధిక నూనెగనులు గల దేశం ఇదే. ఇక్కడ ఏడాదికి ఆరున్నరకోటి టన్నులనూనె ఉత్పత్తి అవుతుంది. బ్రిటన్ ఆరవపరాలలో సగం కూడ అయిల్‌ను ఈ దేశమే సరఫరా చేస్తోంది.

నూనెసరఫరావల్ల కువైత్‌కు బ్రిటన్ 80 కోట్ల పౌనులు కాకీ పడింది. ఈ సొమ్మును తీసికొనవాలని కువైత్ రాజు అనేకపర్యాయాలు ప్రయత్నించేశాడు. కాని ఈధనం ఈజిప్టుకు చేరితే తుందేమో అనేభయంతో బ్రిటిష్ ప్రభుత్వం కువైత్ ప్రతాళ్ళనన్నిటినీ భగ్నం చేసింది.

సురవర్దీ సభలో చెప్పులు, రాళ్లు

లీగ్-అవామీలీగ్ అనుచరుల ఘర్షణ

కరాచీ, జూలై 23: పాకిస్తాన్ సమస్యసత్వంగా పరిష్కారం కాకపోయినా, నీటి కొయ్యలతిగాదా పాకిస్తాన్ ఇప్పినట్లు తేలకపోయినా, భారతదేశంతో యుద్ధం తప్పదంటూ పాకిస్తాన్ ప్రధానుల్లో ఒకరైన శ్రీ సురావర్దీ ఒక సభలో మాట్లాడుతూ అన్నారు.

అయితే ఈ సభలో చాలా గల్లంతు జరిగింది. జనం శ్రీ సురావర్దీమీద, ఆతని ఆనుచరులమీద రాళ్లు రువ్వారు. ఆఖరికి పోలీసులు కల్పించుకొని లాఠీఛార్జి చెయ్యవలసివచ్చింది. ఈ లాఠీఛార్జీలో 20 మందిపైగా క్షతగాత్రులైనారు. గల్లంతు సద్దుమణిగేలాగా ప్రజలు శ్రీ సురావర్దీమీద చెప్పులు కూడా విసిరారు. పోలీసులు కొంతమందిని అరెస్టు చేశారు.

ఈ సభలో శ్రీ సురావర్దీ పక్షం, అవామీలీగ్ (పశ్చిమ పాకిస్తాన్) కార్యదర్శి ముసింలీగను, ముస్లింలీగ్ నాయకులను విమర్శించేపరికి, తిగాదా ప్రారంభమైంది. జనంలో ఒకభాగం లేచి ఆ కార్యదర్శిని అక్కడినుంచి ఆగవలసిందన్నారు. వారిని సముదాయిద్దామని అవామీలీగ్ వారు ప్రయత్నం చేశారుగాని అది సాగిరాలేదు. దానితో ఒకరిమీద ఒకరు రాళ్లు విసురుకోవడం, చెప్పులు విసురుకోవడం, మొదలు పెట్టారు. పరిస్థితి మారడం చూచి పోలీసులు వచ్చి కల్పించుకున్నారు.

సభలోంచి బయటపడ్డం శ్రీ సురావర్దీకి కష్టమైపోయింది. పోలీసులు వచ్చి ఆయన్ను, ఆయన కారును, వెంట వుండి బయటికి తీసుకుపోయారు.

ఈ సభలో మాటాడుతూ శ్రీ సురావర్దీ పాకిస్తాన్‌లో విప్లవం పనికిరాదని, ఆ విప్లవం వస్తే పాకిస్తాన్ అస్తిత్వమే దెబ్బతినిపోతుందని చెప్పారు.

పాకిస్తాన్ రాజకీయాల్లో మళ్లీ గందరగోళం

బాగ్దాద్ మంత్రుల సభకు నూన్ ప్రయాణం రద్దు

కరాచీ, జూలై 23: పాకిస్తాన్ రాజకీయాల్లో మళ్ళీ గందరగోళం ఏర్పడింది. ఇందువల్ల లండన్‌లో జరిగే బాగ్దాద్ మంత్రుల సభకు పెట్టుకున్న ప్రయాణాన్ని ప్రధానమంత్రి శ్రీ నూన్ రద్దుచేసికొన్నారు. శ్రీ నూన్ మంత్రివర్గంలో మార్పులు తప్పకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రస్తుతం శ్రీ నూన్ మంత్రివర్గంలో ఆరుపక్షాలకు చెందిన సభ్యులు ఉన్నారు. ఇప్పుడు కృషిక్ శ్రామికపార్టీ కూడా మంత్రివర్గంలో చేరవచ్చునని తెలుస్తోంది.

శ్రీ థెన్ లండన్‌కు ఈ రాత్రి బయలుదేరవలసి ఉంది. కాని రాజకీయాలలో ఏర్పడిన ఆవాంతర పరిస్థితివల్ల ఈ ప్రయాణాన్ని విరమించుకొన్నారు. ఏతే ఈ ప్రయాణాన్ని పూర్తిగా రద్దుచేసికొన్నట్లు అధికార ప్రకటన వెలువడలేదు కాని ప్రభుత్వ వ్యవహారాలవల ఈ ప్రయాణాన్ని రెండురోజులపాటు వాయిదా వేశారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు పాకిస్తాన్ మంత్రివర్గం మూడు గంటలపాటు సమావేశమైంది. తూర్పు పాకిస్తాన్‌లో పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకపోతే, కేంద్ర ప్రభుత్వం కొద్దిరోజులలో అత్యంతి ప్రమాద పరిస్థితిని ఎదుర్కోవలసివస్తుందని తెలుస్తోంది.

పెషావర్‌నుండి పాకిస్తాన్ అధ్యక్షుడు మీర్జా తిరిగి రావడంతోనే, ఇక్కడ ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు ప్రారంభించారు. కృషక్ శ్రామిక్ పార్టీ, తూర్పు పాకిస్తాన్ అవామీ లీగ్ నాయకులు శ్రీ మీర్జాతో నిన్న, నేడుకూడా సంప్రదించారు.

బహుశ కేంద్రంలో కృషక్ శ్రామిక్ పార్టీకి స్థానం ఇచ్చేవిషయాన్ని గురించి కూడా వీరు చర్చించారని తెలుస్తోంది.

బాగ్దాద్ సమావేశమే వాయిదాపడేసూచన

లండన్, జూలై 23: బాగ్దాద్ కూటమి సమావేశానికి ఇది తగిన సమయంకాదని బ్రిటన్ భావిస్తోంది. మాస్కో లక్ ప్రభుత్వ అభిప్రాయాన్ని సాధారణంగా వ్యక్తంచేసే 'డెలీ టెలిగ్రాఫ్' పత్రిక ఈ విషయాన్ని వ్యక్తంచేసింది. "శుక్రవారంనాడు డెల్లెస్ లండన్‌కు రావడంలోని ఉద్దేశం ఏమిటో అర్థం కావడం లేదు. ఇరాక్ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా తెలియకుండా ఆరకేం మినహా మిగిలిన రాజ్యాలు ఇక్కడ జరపదలచుకొన్న సమావేశాన్ని గురించి ప్రచారంచేయడం ప్రస్తుతం అనవసరం పశ్చిమాసియాలో అంగ్లో అమెరికన్ ఆసక్తిని, టర్కీ అంగీకారమూ మరోవిధంగా వ్యక్తంచేసినట్లయితే" అని ఈ పత్రిక వ్రాసింది.

బహుశ ఈకూటమిసమావేశం ఇరాక్ అభిప్రాయం తేలేవరకూ సుమారు రెండు నెలలవరకు వాయిదా పడవచ్చు నని ఇక్కడ భావిస్తున్నాను.

బ్రిటిష్ వాయకులలో సంప్రదింపడంలోను, బాగ్దాద్ కూటమి సమావేశంలో పాల్గొనడంలోను, డెల్లెస్ 48 గంటలు మాత్రం, గడుపుతారని వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

బాగ్దాద్ కూటమి కార్యాలయం మార్పు

అంకారా, జూలై 23: ఇరాక్‌లో రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పడినందున బాగ్దాద్‌లోని బాగ్దాద్ కూటమి కేంద్ర కార్యాలయాన్ని త్వరలోనే అంకారాకు మారుస్తారని విశ్వసనీయంగా తెలిసింది. ఈ నెల 28 న లండన్‌లో ప్రారంభమయ్యే బాగ్దాద్ కూటమి సమావేశంలో ఈ ప్రతిపాదనను చర్చిస్తారు.

వివిధ దేశాలలోని ఇరాక్ రాయబారులను పలహారార్థమని ఇరాక్ ప్రభుత్వం స్వదేశానికి పిలిపించిందని లిస్బన్‌లోని ఇరాక్ ప్రధాన పలహారార్థి యూసఫ్ ఎల్‌కరీద్ తెలిపారు. ఈయన లిస్బన్‌నుండి స్వదేశానికి వెడుతూ ఇన్టర్ బ్లిమా నాశియంలో ఈ విషయం చెప్పారు. ఇంతవరకూ 18 దేశాలలోని ఇరాక్ రాయబారులు క్రొత్త ప్రభుత్వాన్ని గుర్తించారని కూడా ఆయన తెలిపారు.

క్రుష్చేవ్ పరతులకు పాశ్చాత్యులు ఒప్పుకోరా?

వాషింగ్టన్, లండన్ అభిజ్ఞ వర్గాలలో ఊహాగానం

వాషింగ్టన్, జూలై 24: అగ్రరాజ్యాధినేతలతో భద్రతామండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి సమ్మతిస్తూ సోవియట్ ప్రధాని శ్రీ క్రుష్చేవ్ పెట్టిన పరతులవల్ల అనేక సందేహాలు పొడసూపుతున్నాయని, ఈ సందేహాల నివృత్తికై ప్రాక్పశ్చిమరాజ్యాల మధ్య ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు సాగవలసి ఉంటుందని లండన్, వాషింగ్టన్‌లలోని అభిజ్ఞ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

భారత ప్రధాని నెహ్రూ, మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి ఎవరికీ అభ్యంతరం లేదట్లే కన్పిస్తోంది. కాని క్రుష్చేవ్, ఆహ్వానించాలన్న 'అరబ్ రాజ్యాలేవో' తెలియదు. పశ్చిమాసియాలో ఏడు అరబ్ రాజ్యాలున్నాయి. వీటిలో కొన్నింటిని ఆహ్వానించి కొన్నింటిని మానివేస్తే చాలా చిక్కువస్తుంది. అదిగాక ఇజ్రేల్, టర్కీ, ఇరాన్‌లకుకూడా పశ్చిమాసియా సమస్యలతో సంబంధంఉన్నది. వీటినే విటన్నింటిని పిలవాలి లేకపోతే పూర్తిగా మానేయాలి. అట్లాఅయితే ఈ సమావేశం జయప్రదమవుతుంది" అని అభిజ్ఞులు అంటున్నారు.

ఏదైనా ఒక సమస్య దర్శకువచ్చినప్పుడు, ఆ సమస్యతో సంబంధంఉన్న రాజ్యాలలో (సభ్యత్వంలేనివి) వీటిని ఆహ్వానించాలి. వీటిని మాని వేయాలిఅని నిర్ణయించుకోవలసిందిభద్రతామండలే. కనుక అరబ్ రాజ్యాలలో వేటిని ఆహ్వానించాలో మండలే నిర్ణయిస్తుంది గనుక పెద్దఇబ్బందేమీ ఉండదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

ఇది ఇలా ఉన్నా, అగ్రనాయక సమావేశంలో ఎన్నిసమంది పాల్గొనడం ఎంతమంది పాల్గొనాలో తెలియకుండా అరబ్ రాజ్యాలను ఆహ్వానించాలని సూచించడం అమెరికాకు సమ్మతంగాదు.

ఆ పలు అగ్రరాజ్యాధి నేతలతో భద్రతామండలి ప్రత్యేక సమావేశం జరపాలన్న సూచనే అమెరికాకు అయిష్టంగా ఉంది. అయినా బ్రిటన్ కెనడాల వత్తిడి మూలంగా ఒప్పుకొన్నది.

క్రుష్చేవ్ సూచించినట్లు జూలై 28 న మండలి ప్రత్యేక సమావేశం జరపడం ఎలా అన్నది ఇంకోసమస్య. ఆరోజున బ్రిటిష్ ప్రధానమంత్రి బాగ్దాద్ కూటమి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. అది రెండురోజులపాటు జరుగుతుంది.

ప్రాన్స్ వైఖరి ఖ్యాం

మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి అంగీకరిస్తు శ్రీ క్రుష్చేవ్ పంపిన లేఖ నిన్నరాత్రి ఫ్రెంచి ప్రధానికి అందింది. వెంటనే ఆ లేఖాంశాలన పరిశీలనకు ఉపక్రమించారు.

ఈ లేఖను తుణ్ణంగా చదివి అర్థం

(రేపటి పేజీ చూడుడు)

ఢక్కాలోని భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయోద్యోగి

ఉ సంహరించాలని పాకిస్తాన్ కోరిక

కరాచీ, జూలై 23: ఢక్కాలో భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలో ప్రథమ కార్యదర్శి పనిలోవున్న శ్రీ వి. కె సేన్‌ను ఉపసంహరించవలసిందిగా పాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తోంది.

ఢక్కాలో శ్రీ సేన్ పనికిమాలిన పనులు చాలా చేస్తున్నాడు గనుక ఆయన్ను ఉపసంహరించవలసిందిగా పాక్ ప్రభుత్వం కోరినట్లు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

కాని ఇందుకు కారణం ఇదికాదని, షిల్లాంగ్‌లో వున్న పాకిస్తాన్ అసిస్టెంటు హైకమిషనర్ శ్రీ అతావుల్లాను ఉపసంహరించవలసిందిగా భారతదేశం కోరివున్నది కనుక, అందుకు ప్రతీకారంగా పాకిస్తాన్ ఇప్పుడు ఈ పని చేస్తున్నదని అభిజ్ఞులు చెబుతున్నారు.

భారతదేశం పరిహారుల బాగునిద్రోహాన్ని రెచ్చగొడుతూ, శ్రీ అతావుల్లా పనిచేస్తున్నాడని తాము సోపపత్తికంగా నిరూపించగలమని, కాబట్టి ఆ మనిషిని షిల్లాంగ్ నుంచి ఉపసంహరించవలసిందని భారతప్రభుత్వం గతివారంలో కోరింది.

వెనిజులా రాష్ట్రంలో తిరుగుబాటు

కారవాస్, (వెనిజులా) జూలై 24: అరాగువా ముఖ్యపట్నమైన మరాకీలో సైనికులు నిన్నరాత్రి తిరుగుబాటు చేసి, రాష్ట్ర గవర్నర్ శ్రీ కానిజేల్ జడ్ మార్క్విజ్‌ను బందీగా పట్టుకున్నారు.

మరాకీ ఉత్తర వెనిజులలో కారకాస్‌కు పశ్చిమంగా ఉన్నది.

[తొలివార్తలు విడిగా ప్రకటింపబడినవి.]

ఎలుకకు రెండు నయాపైసలు

సూరత్ పురపాలక సంఘం వుద్యమం

సూరత్, జూలై 23: నగరంలో ఎలుకబాధను నివారించేందుకు సూరత్ పురపాలక సంఘం 'ఎలుకకు రెండు నయాపైసలు' వుద్యమాన్ని ప్రారంభించారు. ఈ వుద్యమం ఫలితంగా 40 వేల ఎలుకలను పట్టుకొని వానిని చంపటానికి రు 2800 లు ఖర్చు పెట్టారుఅంటే. మొత్తంమీద పిల్లికొక్క ఎలుకనుచంపటానికి అరు నయాపైసలు ఖర్చు అయింది. సూరత్ నగరం ఎలుకల జనాభామను న్యూలకంటె అనేకరెట్లు వున్నట్లు పురపాలకసంఘం సభ్యుడు శ్రీ నర్భరాంఘంటి చెప్పారు.

నూతన జీవితము, ఆకారము
అరిగిపోయిన మీ టైర్లకు ఇవ్వండి
కాలికట్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ.
బందర్‌రోడ్డు విజయవాడ-2

అస్త్రముఖంలో ఎలుకను పెట్టి వ్యోమాస్త్రం పరీక్ష

అమెరికాలో ఇంకో సఫల ప్రయత్నం

కేప్ కానవరాల్, జూలై 23: అస్త్రముఖంలో ఎలుకను పెట్ట, అమెరికావారు తిరిగి వ్యోమాస్త్రాన్ని వదిలారు. ఇది 6000 మైళ్ళు పోతుంది.

అంతరిక్షంలోంచి ఖండాతర వేధులు నేలమీదపడేటప్పుడు, ఏర్పడే రాపిడిని, ఒత్తిడిని, అణ్వస్త్ర సహితమైన అస్త్రముఖం ఎట్లా తట్టుకుంటుందో పరిశీలించడానికిగాను, అమెరికా విమానబలంవారు ఈ పరీక్షలు చేస్తున్నారు.

వ్యోమాస్త్రాన్ని వదిలి గంటతర్వాత, ఈ పరీక్ష జయప్రదంఅయినట్లు, ఇక అస్త్రముఖంకోసం గాలింపు ప్రారంభం అవుతున్నట్లు విమానబలంవారు ప్రకటించారు.

అణుశాస్త్రజ్ఞుల సమావేశం

లండన్, జూలై 23: సెప్టెంబరులో జరుగపదలచిన అణుశాస్త్రజ్ఞుల సమావేశానికి ప్రతినిధులను పంపవలసిందిగా బ్రిటన్, కామన్వెల్తు దేశాలన్నిటికీ ఆహ్వానాలు పంపింది.

ఈ సమావేశం సెప్టెంబరు 15 నుంచి 20 వరకు బ్రిటన్‌లో జరుగుతుందని కామన్వెల్తు కార్యాలయం ప్రకటించింది.

కె.వి.ఆర్.గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు తలబాధలను నివారించును

బెంగుళూరు, మద్రాసు, హైదరాబాద్ లకు మరియొక అవకాశము

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి, గారిని మీ వ్యాధుల విషయమై దిగువ కేంద్రములలో కలసి సంప్రతించండి.

బెంగుళూరు: తిరుగుప్రయాణంలో ప్రతినెల 25(సా॥ 4—7-30) మద్రాసు: ఉడ్‌లాండ్ హోటల్, నెం. 5 సంపంగిటాంక్ రోడ్. ఫోన్ : 2161.

మద్రాసు: తిరుగు ప్రయాణంలో ప్రతినెల 26వతేది (ఉ॥ 10 30నుండి 12-30 సా॥ 4 నుండి 7-30 వరకు) 27వ తేదీ (ఉ॥ 7.30 నుండి 10-00వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్, మైలాపూర్, ఫోన్ : 16461.

హైదరాబాదు: (తిరుగుప్రయాణం) ప్రతినెల 27 వ తేదీ(సా॥4—7-30) 28వతేదీ(ఉ॥ 7-30-12-30) తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠీరోడ్ ,ఫోన్: 55591.

వేళకుతప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు.

నరములబలహీనత, అతీర్ణ వ్యాధులు, రక్తదోషం. అతిమూత్రం, బోదకాలు శ్వేతకుష్ఠు భగందరము, వాతీవణము. మూర్ఛ మూలవ్యాధి ఉబ్బసం. అన్నివిధములైన దీర్ఘవ్యాధులకు పై వేళల గమనించి పిలవైన వీరి వైద్య సలహా పొందుడు

ఇతర వివరములకు:

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)

టాంసిల్‌పైంటు

ఈ మందు రెండు వూటల రాయుచుండిన గొంతులోని ఉండల (Tonsils) వాపున్ను, పెరుగుదలను తగ్గించి స్వస్థతకు తెచ్చును. పీసా ఉ. 2. అన్నిమందుల షాపుల్లో దొరకును ఓషధి ఫార్మక్యూటికల్స్, గుడివాడ.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు.

దావా నెం. 1832/1958.

వాది: శ్యోసింగ్ బాజా - సోల్ ప్రొప్రయిటర్ బజాజ్ బ్రదర్సు.

ప్రతివాది : భాదం రామయ్యా.

రు 232 దావా ఖర్చులతో రాబట్టుకొనుటకుగాను వాది చేసిన దావా మూడవ జడ్జియెదుట 29.7.58 ఉ. 11 గంటలకు వాయిదా వేయబడియున్నది.

కె. గోపాలస్వామి.
వాది తరపు అడ్వకేటు.

సెంట్రలు ఎక్సయిజు కలెక్టరు ఆఫీసు, మద్రాసు.

కృత్రిమ వజ్రాలు, కొంత విలువైన వజ్రాలు; బంగారు వస్తువులు, వేడివల్ల మెరుగు పెట్టబడిన రాజా చాటన్లు, రిస్టు వాచీలు, పాంటెన్ పెన్నులు, బంగారం కోసే చిన్న రంపాలు మొదలైనవి కొనడానికి భారతీయులు తిరపుర నెం. 15, హారింగటన్ రోడ్డు, పోస్టు పట్టి, నుదరాసు 15 నందున్న సెంట్రలు ఎక్సయిజు కలెక్టరుగారైన శ్రీ ఎస్. పి. కరపాణిగారి పేరుమీద సీలు వేసిన టెండర్లు ఆహ్వానిస్తున్నారు. 1958 జూలై 29, 30, 31 తేదీలలో 11-4 గం. మధ్య పై చోట వస్తువులు పరీక్షించుకోవచ్చును. 6-8-58 తేదీ ఉదయం 11 గం. కు పై వారిచే టెండరు తెరువబడును. ఇతర వివరాలు, టెండరు షరతులు పై చోటనే వున్న ఎక్సయిజు ప్రివెంటివ్, సెంట్రలు ఎక్సయిజు సూపర్నింటెండెంటువారినుండి పొందవచ్చును.

DA-457 (11)

టెండరు నోటీసు

భాపట్ల తాలూకా చిన్నగంజాం పంచాయతీకి ఈ దిగువ దాఖలా లైట్లను వెలిగించుటకు సీల్డు వేయబడిన టెండర్లు ఈ దిగువ సంతకముగలవారిచే 29.7-58 తేదీ సాయంత్రము 4 గం. ల వరకు తీసుకొనబడును. ధరావత్తు లేని టెండర్లు అంగీకరింపబడవు. టెండర్లు ఆ రోజు నే సాయంత్రము 5 గం. లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును

పనియొక్క పేరు:- 300 C.P. బిలిక్సు పెట్రోమాక్సు లైటు 1 కి కిర్సనాయిల్ రిఫిల్లతో సహా వెలిగించుటకు లైటు 1 కి ఒక రోజుకు రేటు.

ధరావత్తు :- రు. 50/-

జి. ఎ. కరీం,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

లక్షలాది ప్రజలు వాడునది

గమనించుడి, పరీక్షించుడి

జామా అమర్‌కోస్ ఆయిల్ అనలు గ్లూకోస్ పౌడర్ ఉత్పత్తి మనకు బలమునకు



జామా రబ్ ఆయిల్ & రబ్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు

అమర్‌చండి

5 మిలిలు RB-510

కొత్తపల్లెలో గ్రామ సహాయకుల శిక్షణ

కాకినాడ, జులై 21: కొత్తపల్లెలో 17 నుంచి 19 వరకు 50 మంది గ్రామసహాయకులకు శ్రమదానం, పశుపోషణ, విషయాలలో శిక్షణనిచ్చారు. శ్రీ జె. బాలయ్యనాయుడు ప్రారంభం చేశారు. ప్రజాశక్తి లక్ష్యాలు, ప్రజా సహకారం, వ్యవసాయక్షేత్రి మొదలగు విషయాలపై ప్రసంగించారు. జనాబ్ ఖాదర్ వల్లీ మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, ఆకు ఎరువు తయారీ, జపాన్ పరిపాటి గురించి వివరించారు. శ్రీ నరసింహులు నాయుడు పశుగణాభివృద్ధికి సలహాలిచ్చారు. శ్రీ సుబ్రహ్మణ్యం సహకార, పరపతి సంఘాలు, ప్రణాళికలు వివరించారు. శ్రీ యస్. యస్. కుప్పరాజ్ పాఠశాల విద్యా ప్రచారావశ్యకత తెలిపారు. శ్రీ ఎ. దొరస్వామినాయుడు అధ్యక్షతన సభ జరిగింది.

కావలెను

ఆకర్షణీయమైన నమూనాలతో నున్న మా 1959 లఫ్ సెట్ క్యాలండర్లు, డైరీలకు అనుభవజ్ఞులైన యేజెంటు కావలెను. నాలుగు ఆణాలు స్టాంపుతో వివరములకై దరఖాస్తు వెంటనే చేయండి.

AJANTA ART CALENDAR MFG Co, 17, GodownStreet, P. B. No .255, Madras-1.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్రాంచీలు రెండు ఈ దిగువ కేంద్రములందు ఆయా తేదీలలో ప్రారంభింపబడును. ఈ బ్రాంచీలలో అన్ని రకముల బ్యాంకింగు వ్యాపారము జరుపబడును.

1. తాడేపల్లిగూడెం. (పశ్చిమగోదావరిజిల్లా) } 26-7-58.
2. చిల్లుపురం (దక్షిణ ఆర్కాటుజిల్లా) } 29-7-58

K. M. నంజప్ప,
సెక్రటరీ & ట్రెజరర్.

భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1958-59 సంవత్సరమునకు భీమవరం మున్సిపాలిటీకి ఈ దిగువ నుదహరించిన సామానులు వగైరా సప్లయి చేయుటకు గాను సీలు వేసిన టెండర్లు ది. 1-8-1958 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు కమీషనరుగారిచేగాని వారి అధికారము పొందినవారిచేగాని తీసుకొనబడును. టెండరు మరతులు వగైరా ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

	డిపాజిటు
1. స్టేషనరీ సామానులు	రు. 100/-
2. ప్రింటింగు మరియు బైండింగు పనులకు	రు. 50/-

యం. వీరరాఘవ మూర్తి,
కమీషనరు-ఇన్‌ఛార్జి,
భీమవరం, ది. 19-7-58.

తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన చిహ్నం. అది శరీరతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా రోజురోజుకూ రోగివి మృత్యు సమీపానికి తీసుకవస్తుంటుంది. ఆరంభంలో శారీరకంగా కానీ, మానసికంగా కానీ శ్రమవడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం తొడలవద్ద తిమ్మిరి, సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనవడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించడంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు గొంతు ఎండుకపోవుట, దురద, కాళ్లలో నల్లటం, బరువు తగ్గడం. శరీరమంతా పోట్లు, కీళ్లవాతం. కళ్లబొర, టి. బి; మధుమేహం, రాచపుండు తడితర తీవ్ర వ్యాధులకు గురికావలసివస్తుంది. "వీనస్ దారం", బిళ్లలు వాడి, వేలాదిమంది శమనం పొంది మృత్యువాత పడకుండా తప్పించుకొన్నారు "వీనస్ దారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అతి దైన మూలికలతోను, వనస్పతుల సారములతోను స్వాభావికమైన జిరములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదట పెటిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి తరచుగా మూత్ర విసర్జన చేయడం నిలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ దారం"ఖరు తక్కువ. విరపాయమైనది తీసుకొనడం సులభం. ప్రత్యేక కతిన పథ్యాలుకానీ లంఘనాలు చేయవలసిన అవసరంకానీ వుండదు రోగము పుష్టి పొందుటకై బలవర్ధకరమైన వివిధ పదార్థములను భుజించుచున్నను కోరిన వారికి పూర్తి వివరాలు కల సారవ్యతం ఇంగ్లీషులో వంపబడును. 50 బిళ్లల ఖరీదు రు. 6.75 న. పై. మాత్రమే. ప్యాకింగ్, పోస్టేజి వుచితం. దొరకనచోటు.

వీనస్ రీసర్చి లేబరేటరీ, (A. P.)
పో. బా. నెం. 587, కలకత్తా.

హాడంజా



మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరుకును

DCE-12-TG

పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాలలు

ముఖ్య కేంద్రాలలో ఏర్పాటు:

విజయవాడ, జులై 21: రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో తయారయిన వస్తువులకు బాగా ప్రచారంచేసి, ఉత్పత్తి మార్కెట్ కల్పించే నిమిత్తం రాష్ట్రంలోని అన్ని ముఖ్య కేంద్రాలలో పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి శ్రీ అనగాని భీమవంతరావు నేడు ఆంధ్రప్రదేశ్ చిన్న పరిశ్రమల సహకార సభలను ప్రారంభిస్తూ తెలియజేశారు. పారిశ్రామికాభివృద్ధి ఫైనిలులు ముక్తదంజ చేయాలని కోరారు. ప్రభుత్వ సహాయం కేవలం ధనికులనే గాక ఉత్సాహం ఉండి పెట్టుబడి ఏమీ లేనివారికి కూడా లభించడానికి వీలుగా ఒక పథకం రూపొందించడానికి తాను కృషి చేస్తున్నామన్నారు.

శ్రీ యస్. రామకృష్ణ స్వాగతమిస్తూ చిన్న పరిశ్రమలకు కేంద్రం ఆంధ్రకు ఇచ్చిన రు. 2 లక్షలు చాలా స్వల్పమని న్యాయం జరగటం లేదనీ అన్నారు. ద్వితీయ ప్రణాళికాలంలో కూడా ఆంధ్రలో ఏ సంస్థకు కేంద్ర ప్రభుత్వ కొనుగోళ్ళ సంస్థ చెప్పకోదగిన పేరు ఒక్కటయినా ఇవ్వలేదన్నారు. ఇనుము, ఉక్కు, దుక్కి ఇనుము, ఏటా 7500టన్నులకు మించి ఇవ్వటం లేదని, అదయినా అందులో నూరింట 10వంతులు కూడా సరఫరా కావటం లేదని తెలిపారు. పరిశ్రమల స్థితిగతుల పరిశీలనకు, అభివృద్ధికి సిఫార్సులు చేసేందుకు అధికార, అనధికార, ప్రముఖులతో ఒక సంఘం నియమించాలని సూచించారు.

శ్రీ కె. వి. యస్. పద్మనాభరావు వందనసమర్పించారు.

ఒంగోలు తాలూకా కిసాన్ సమ్మేళనం విజ్ఞప్తి

ఒంగోలు, జులై 21: తాలూకా కిసాన్ సమ్మేళనాల కార్యకర్తలు ఇటీవల శ్రీ మన్నం రంగయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు. శాసనసభ్యుడు శ్రీ నాగిశెట్టి వెంకయ్య సభను ప్రారంభిస్తూ వివిధ సమస్యలపట సమ్మేళనం కార్యక్రమాన్ని వివరించారు.

పశువుల క్షేత్రాలను ఎర్రగడిపాడులోను, పాలపాడు ఫ్యాక్టరీని తొర్రగడిపాడులోను నెలకొల్పాలని శ్రీ వి. వెంకటేశ్వర్లు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

పొగాకు నిల్వఉంచేందుకు గిడ్డంగి నిర్మాంచాలనీ, అనావృష్టివల్ల కరువు పొంతాలైన చీమకుర్తి, అద్దంకి ప్రాంతములలో రోడ్డుపనులు ప్రారంభించటంతోపాటు చౌకడిపోలు పెట్టాలనీ ప్రభుత్వాన్ని కోరారు. వర్షినియా ధరలను నిలబెట్టటానికి రైతులు పొగాకు పంట విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది. శ్రీ రావిపాటి అంకమ్మ చౌదరి వందన సమర్పణంచేశారు.

జగ్గయ్యపేటలో విశాల పరపతి సంఘం

జగ్గయ్యపేట, జులై 20: ఈ గ్రామంలోని సహకారపరపతిసంఘాన్ని విశాల పరపతిసంఘంగా అభివృద్ధి పరిచారు. నూతనసంఘం విజయవాడ కేంద్ర సహకారబ్యాంకు అధ్యక్షుడు శ్రీ బాబు వీరరాఘవయ్యచౌదరి అధ్యక్షతన జరిగినసభలో సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్ ప్రారంభోత్సవం జరిపారు.

సంస్థపాలకవర్గానికి ప్రభుత్వం దిగువ సభ్యులను నియమించింది: అధ్యక్షుడు- శ్రీ సామి వేని విశ్వనాథం, ఉపాధ్యక్షుడు - శ్రీ యేలూరి రామయ్య, డైరెక్టర్లు - శ్రీయుతులు బెంబరపు వాగేశ్వరరావు, దోరెపల్లి లక్ష్మీపతి, కట్టమూరి సత్యనారాయణ, యారామారావు, భోగిరి ఆదినారాయణ, భువనగిరి ఆదినారాయణమూర్తి, అలాపురి రాజయ్య, నోముల చినసుబ్బయ్య, సాధు రామకృష్ణయ్య.

డైరెక్టర్లు ఈ వేళ సమావేశమై, సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బెంబరపు వాగేశ్వరరావు, కట్టమూరి సత్యనారాయణ, నోముల చినసుబ్బయ్య సభ్యులుగా ఋణాలసంఘాన్ని నియమించినారు. (స్వ. వి.)

తూర్పు గోదావరి రైలు ప్రయాణీకుల సంఘం

గోలగూడెం, జులై 20: జిల్లాలోని రైలు ప్రయాణీకులు, ఎరుమటి దిరుమటి దారులు ఇటీవల శ్రీ కొలికాని భాస్కరరావు అధ్యక్షతన ఇక్కడ సమావేశమై ఒక సంఘంగా ఏర్పడ్డారు.

దక్షిణ రైల్వేమండలి సభ్యుడు శ్రీ అలపాటి వెంకయ్య ప్రస్తుతం ఉన్న రైల్వే సౌకర్యాలకు వివరించి, వాటి అభివృద్ధి పరిచేందుకుజరుగుతున్న కృషిని తెల్పారు.

ఈ గ్రామంలో 46 వ నెంబరు జనతా ఎక్స్‌ప్రెస్ ఆగనందువల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా దానిని ఆపించేందుకు ప్రయత్నించగలమని మాట ఇచ్చారు. శ్రీ భాస్కరరావు తీరు ప్రసంగంలో శ్రీ వెంకయ్య కార్యదీక్షను సేవా నిరతిని ప్రశంసించారు. నూతన సంఘాన్ని సమర్థవంతం చేయుటకు, అభివృద్ధి పరచేందుకు శ్రీయుతులు కొలికాని భాస్కరరావు రామిశెట్టి చిట్టియ్య, కొప్పల వెంకటరావు దాపెల్లి కృష్ణబాబు, ఇలపావుడి వెంకటరత్నం, గారిలను నిర్ణయించడమైనది.

రాజంపేట ప్రజలకృతజ్ఞత

రాజంపేట, జులై 16: రాజంపేట ఉన్నత పాఠశాల సాలుసరి పరీక్షలలో కృతార్థులైన విద్యార్థులపేర్ల జాబితాను మే 19 న ప్రధానోపాధ్యాయుడు మొదట ప్రకటించారు. అంతేలో జారీ అయిన నిబంధనల ప్రకారం అనకనెల 21 వ తేదీన మరొక జాబితాను ప్రకటించారు. మొదటి జాబితాలో కృతార్థులని నిర్ణయించిన విద్యార్థులలో కొంతమంది తప్పినట్లు రెండవ జాబితాలో ప్రకటించాడు. దానిమీదట, ఈ సంగతిని ప్రజలు అధికారుల దృష్టికితీసుకువెళ్ళారు. తత్ఫలితంగా మే 19 న ప్రకటించిన జాబితానే ఖాయపరచు సూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది; లోగడ తప్పినట్లు ప్రకటించిన 86 మంది విద్యార్థులు కృతార్థులైనారని ప్రధానోపాధ్యాయుడు ప్రకటించారు. అంగీకరించి ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞత తెలియజేస్తున్నారు.

ఋణాల వసూళ్లు వాయిదావేయాలి

కడప, జులై 21: వర్షాలులేనందున కౌలు, వేరుశెనగ, పత్తి పంటలు దెబ్బతింటున్నదనీ, పేదరైతులస్థితి మరింత అధ్వాన్నమవుతున్నదనీ, కనుక ఋణాల వాయిదాలు వసూలు మరికొంతకాలం అపాలని ప్రభుత్వానికి జిల్లా నీటివసతుల సంఘసభ్యుడు శ్రీ యం. దిబ్బారెడ్డి, శ్రీ యస్. శంభురెడ్డి, శ్రీ ఆర్. సీతారామయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆత్మకూరు పట్టణ కాంగ్రెసు కార్యవర్గం

ఆత్మకూరు, జులై 19: జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మదూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన పట్టణ కాంగ్రెసు సంఘ సమావేశం జరిగింది. నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ యం. పద్మనాభచారి, ఉపాధ్యక్షుడు-శ్రీ షౌకత్ అలీ సాహెబ్, కార్యదర్శి - శ్రీ యస్. పి. వి. రమణారావు, సహాయ కార్యదర్శి-శ్రీ యం. ఎ. నాకీమ్, మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు.

ఉపాధ్యాయులపట్ల సుహృద్భావం

విద్యామంత్రికి విజ్ఞప్తి

కడప, జులై 21: జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం నిన్న శ్రీ వి. విజయరామరాజు అధ్యక్షతన సమావేశమై ఉపాధ్యాయులకొన్నిటి సభ్యులు విడుగుగు ఇటీవల విశ్వవిద్యాలయంత్రికిచ్చిన వినతిపత్రం అంశాలను పరిశీలించి న్యాయం చేకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చిన్న ఉద్యోగుల జీతాల విచారణ సంఘం ఉపాధ్యాయుల జీతాలపెంపుడా సిఫార్సులు చేసేందుకు ఉత్తర్వులివ్వాలని అభ్యర్థించారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వారానికి 30 పిరియడ్లు పనిచేయాలని జిల్లాబోర్డు ఇచ్చిన ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని లేకపోతే విద్యార్థులు పడిపోవడం, ఉపాధ్యాయులలో నిరుద్యోగం ఏర్పడటం, సంభవించగలవనీ, సూచించారు. ఉపాధ్యాయులపట్ల విద్యామంత్రి వెలిబుచ్చిన అభిప్రాయాలకు విచారం వెలిబుచ్చుతూ సుహృద్భావం పెంపొందించుకోవలసిందిగా కోరారు.

శ్రీ వేమూరి ఆంజనేయశర్మకు సన్మానం

బాపట్ల, జులై 20: దక్షిణభారత హిందీ ప్రచారసభ, ఆంధ్ర విభాగం కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మను సన్మానించే నిమిత్తం ఇటీవల పట్టణ హిందీ ప్రేమిమండలి కార్యాలయంలో శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ శోభనాద్రీశ్వరాగ్యులు శ్రీ శర్మ హైదరాబాదు రాష్ట్రంలో చేసిన హిందీ భాషా సేవను ప్రస్తుతించారు. మండలి అధ్యక్షుడు శ్రీ నరసింగ శాగ భూషణం, హాల్వేకన్ ఆర్మీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ నరసింహారావు హిందీభాషను ప్రచారం చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. శ్రీమతి లక్ష్మీకాంతమ్మ మాటాడుతూ, స్వాతంత్ర్యం లభించిన తరువాతకూడా కొందరు నాయకులు ఇంగ్లీషును అధికారభాషగా ఉంచాలని వాదించటం ఆత్మగౌరవానికే భంగకరమనీ ఆంధ్రప్రభుత్వం విరివాదనను లెక్కచేయక పాఠశాలలలో హిందీ పీరియడ్ల సంఖ్యను పెంచి, ఈ భాషా వ్యాప్తికి తోడ్పడాలనీ చెప్పారు. శ్రీ శర్మ తమని సన్మానించిన హిందీ ప్రేమిమండలి కార్యకర్తలకు కృతజ్ఞత తెలియజేశారు. హిందీ భాషకు వ్యతిరేకంగా ఈనాడు జరుగుతున్న ప్రచారాన్ని చూచి ఆదుర్దా పడవలసిన అవసరం లేదనీ, ఈ భాషను నేర్చుకునే విద్యార్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదేకాని, తరుగుటలేదనీ ఆయన అన్నారు.

మండలి కార్యదర్శి శ్రీ బొమ్మిశెట్టి వీరాంజనేయులు వందన సమర్పణం చేశారు.

రాజంపేట ప్రజలకృతజ్ఞత

రాజంపేట, జులై 16: రాజంపేట ఉన్నతి పాఠశాల సాలుసరి పరీక్షలలో కృతార్థులైన విద్యార్థులపేర్ల జాబితాను మే 19 న ప్రధానోపాధ్యాయుడు మొదట ప్రకటించారు. అంతేలో జారీ అయిన నిబంధనల ప్రకారం అనకనెల 21 వ తేదీన మరొక జాబితాను ప్రకటించారు. మొదటి జాబితాలో కృతార్థులని నిర్ణయించిన విద్యార్థులలో కొంతమంది తప్పినట్లు రెండవ జాబితాలో ప్రకటించాడు. దానిమీదట, ఈ సంగతిని ప్రజలు అధికారుల దృష్టికితీసుకువెళ్ళారు. తత్ఫలితంగా మే 19 న ప్రకటించిన జాబితానే ఖాయపరచు సూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది; లోగడ తప్పినట్లు ప్రకటించిన 86 మంది విద్యార్థులు కృతార్థులైనారని ప్రధానోపాధ్యాయుడు ప్రకటించారు. అంగీకరించి ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞత తెలియజేస్తున్నారు.

ఋణాల వసూళ్లు వాయిదావేయాలి

కడప, జులై 21: వర్షాలులేనందున కౌలు, వేరుశెనగ, పత్తి పంటలు దెబ్బతింటున్నదనీ, పేదరైతులస్థితి మరింత అధ్వాన్నమవుతున్నదనీ, కనుక ఋణాల వాయిదాలు వసూలు మరికొంతకాలం అపాలని ప్రభుత్వానికి జిల్లా నీటివసతుల సంఘసభ్యుడు శ్రీ యం. దిబ్బారెడ్డి, శ్రీ యస్. శంభురెడ్డి, శ్రీ ఆర్. సీతారామయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆత్మకూరు పట్టణ కాంగ్రెసు కార్యవర్గం

ఆత్మకూరు, జులై 19: జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మదూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన పట్టణ కాంగ్రెసు సంఘ సమావేశం జరిగింది. నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ యం. పద్మనాభచారి, ఉపాధ్యక్షుడు-శ్రీ షౌకత్ అలీ సాహెబ్, కార్యదర్శి - శ్రీ యస్. పి. వి. రమణారావు, సహాయ కార్యదర్శి-శ్రీ యం. ఎ. నాకీమ్, మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు.

రాష్ట్ర వార్తలు

వరంగల్లు

శ్రీ గోదోఆండాళ్ జన్మదినోత్సవం సందర్భంలో శ్రీయుతులు లోకాచార్యులు, రంగాచార్యులు గారలు ఏర్పాటు చేసిన సభకు శ్రీ వి. విజయకంఠారాజు అధ్యక్షతన సమావేశమై ఉపాధ్యాయులకొన్నిటి సభ్యులు విడుగుగు ఇటీవల విశ్వవిద్యాలయంత్రికిచ్చిన వినతిపత్రం అంశాలను పరిశీలించి న్యాయం చేకూర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. చిన్న ఉద్యోగుల జీతాల విచారణ సంఘం ఉపాధ్యాయుల జీతాలపెంపుడా సిఫార్సులు చేసేందుకు ఉత్తర్వులివ్వాలని అభ్యర్థించారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వారానికి 30 పిరియడ్లు పనిచేయాలని జిల్లాబోర్డు ఇచ్చిన ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని లేకపోతే విద్యార్థులు పడిపోవడం, ఉపాధ్యాయులలో నిరుద్యోగం ఏర్పడటం, సంభవించగలవనీ, సూచించారు. ఉపాధ్యాయులపట్ల విద్యామంత్రి వెలిబుచ్చిన అభిప్రాయాలకు విచారం వెలిబుచ్చుతూ సుహృద్భావం పెంపొందించుకోవలసిందిగా కోరారు.

చిత్తూరు మండలం ఉపాధ్యాయ పండితులు

చిత్తూరు, జులై 21: ఉన్నతి పాఠశాల ఆరవతరగతిలో నిన్న చిత్తూరు మండలం ఉపాధ్యాయ పండితి పరిషత్ దుపసంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ యస్. సీతారామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావు అధ్యక్షతన జరిగింది. శ్రీ యస్. సీతారామయ్య అధ్యక్షతన సమావేశంలో కార్యవర్గ సభ్యులతో పాటు పట్టణ విద్యదర్శి సభ్యులు కూడా పాల్గొన్నారు.

సీనియర్ పండితులకు మున్సీలకు 10 సంవత్సరముల అనుభవం ఉంటే హయ్యర్ సెకండరీ పాఠశాలలలో 6, 7 ఫారాలకు బోధించేందుకు స్వల్ప కాలిక శిక్షణ పరీక్షకు లేకుండానే అవకాశం కల్పించి ఉచిత వేతనాది సౌకర్యాలు కల్పించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. పైచేటు పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు తదితరులకు ప్రభుత్వ ప్రాథమిక సంస్థల పాఠశాలలలోని వారికి వలెనే" ప్రివిలేజ్ లీవు" లభింపజెయ్యాలనీ, హయ్యర్ సెకండరీ పాఠశాలలో సంస్కృతం బోధించేందుకు వారానికి కనీసము నాలుగు పీరియడ్లను నిర్ణయించాలనీ తెలుగు హిందీ, తమిళము సంస్కృతం ఉర్దూ భాషలను బోధించే ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలోను రాష్ట్రస్థాయిలోను గోష్ఠులు జరిపించాలనీ అర్థించడమైనది. శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణము చేశారు.

మంగళగిరిలో కుమారి లీల పాటకచ్చేరీ

మంగళగిరి, జులై 23: లోకల్ ఫండ్ ఆసుపత్రిలో కొత్తవార్డు నిర్మాణానికి డబ్బుసేకరించే సందర్భంలో కుమారి పి. లీల ఈనెల 26 వ తేదీ సాయంకాలం పాటకచ్చేరీ చేస్తారు. 26 సాయంకాలం విందు. (స్వ. వి.)

ఖమ్మం పాఠశాల భవనానికి స్థలం

ఖమ్మమెట్టు, జులై 19: ఇక్కడి నయా బజార్ ప్రభుత్వోన్నత పాఠశాలకు భవనం నిర్మించేందుకు పాతమార్కెట్టుకు చెందిన ఖాళీస్థలం లోంచి కొంతస్థలం యివ్వడానికి పురపాలక సంఘం నిశ్చయించింది. భవన నిర్మాణ ప్రయత్నాలు జరుగుతున్నవి. (స్వ. వి.)

నీటితీరువ తగ్గింపు: రైతుల అభినందన

కడప, జులై 21: కమలాపురం తాలూకా రైతులు శ్రీ యస్. శంభురెడ్డి, అధ్యక్షతన మొన్న సమావేశమై నదుల, ఊటకాల్వల, నీటితో సాగయిన భూములకు నీటితీరువ విధింపు విషయంలో అనంతపురం జిల్లాలోవలె రేటు నిర్ణయించినందుకు వెనుకటికంటె తగ్గించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు. శ్రీ శంభురెడ్డి కృషిని ప్రశంసించారు.

అనపర్తి యువజన కాంగ్రెసు కార్యవర్గం

అనపర్తి, జులై 20: శేషగిరిరావుపేట యువజన కాంగ్రెసు కార్యకర్తలు ఇటీవల శ్రీకర్రిం పీ రెడ్డి అధ్యక్షతన సమావేశమై, నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు: అధ్యక్షుడు-శ్రీ కనపతి అప్పారావు, ఉపాధ్యక్షుడు: శ్రీ నల్లమిల్లి వెంకటరెడ్డి. కార్యదర్శి శ్రీ మీసాలవిరన్న, సహాయ కార్యదర్శి-శ్రీ ముప్పన నూకయ్యరావు, కోశాధికారి: శ్రీ కప్పల వెంకన్న, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు వానపల్లి రాజారావు, యేలూరి కనకరాజు, బండారు అప్పారావు, ఎం. సత్యం, షేక్ ముష్కీన్, నక్కా సూర్యనారాయణ.

శ్రీ కాకాని వెంకటరత్నంగారిని కాంగ్రెసునుంచి కనీసం సంవత్సరాలు బహిష్కరించటం న్యాయం కాదని వారిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యను వెంటనే ఉపసంహరించాలనీ సమావేశం రాష్ట్ర కాంగ్రెసును కోరింది.

జిల్లా యువజన కాంగ్రెసు వార్షికోత్సవాన్ని ఈ గ్రామంలో జరుపవలసిందిగా రాష్ట్ర యువజన కాంగ్రెసు సంఘాన్ని అర్థించింది. శ్రీ కర్రిపీ రెడ్డి ఆల్పాహారవిందు ఏర్పాటు చేశారు.

సబ్ పోస్టు మాస్టర్ల నియామకం

మార్కాపురం తంతి తపాలా సిబ్బంది విజ్ఞప్తి

మార్కాపురం, జులై 20: నేటి సాయంకాలం తంతి తపాలా శాఖ సిబ్బంది పథి యస్. వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జరిగినది.

అధ్యక్షులు, సభ్యుల బాధ్యతలను గురించి, సంఘాశయముల, సఫలీకృతి మొనర్చేందుకు తిగిన సహకారం గురించి తెలిపారు. కార్యదర్శి యస్. అహమ్మదు హుస్సేన్ వార్షిక నివేదిక చదివారు. శ్రీయుతులు యం. రహీం బేగు యస్. అహమ్మదుసేన్, బి. లక్ష్మీరెడ్డి, యం. కె. జేవిడ్, బి. బి. రమణయ్య గారలు సంఘాన్ని బలపరచి, సంఘ ఆశయాల సాధించే విధానాలను గురించి ఉపన్యసించారు. సబ్ పోస్టుమాస్ట

వంశధారనదిపై గుడారి వద్ద డామ్; గొట్టవద్ద బరాజ్

కేంద్ర సంఘ దర్యాప్తు నివేదిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 23: వంశధారానదిపై గుడారి వద్ద "డామ్," గొట్టవద్ద బరాజ్ నిర్మించాలని కేంద్ర జలవిద్యుచ్ఛక్తిశాఖ ఆధ్వర్యాన జరిగిన దర్యాప్తునుగురించి రాష్ట్రప్రభుత్వానికి ఒక నివేదిక వచ్చింది.

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ ఆధ్వర్యాన డాక్టర్ కె. ఎల్. రావు ఆజామాయిషీలో వంశధారానదిపై ప్రాజెక్టు నిర్మాణం గురించి పరిశోధన జరిగింది. గుడారివద్ద డాము నిర్మాణానికి రు 6 కోట్ల 25 లక్షలు అవుతుంది. రు 1 కోటి 20 లక్షల ఖర్చుతో గొట్టవద్ద బరాజ్ నిర్మించవచ్చు; బరాజ్ నిర్మాణాన్ని రెండు సంవత్సరాలలో పూర్తి చేయవచ్చు. గుడారివద్ద డామ్ నిర్మాణము ఆరు సంవత్సరాలలో పూర్తి చేయవచ్చు. ఈవిధంగా వంశధారా ప్రాజెక్టు నిర్మాణం జరిగితే 110 గ్రామాలు మునిగి పోవలసిన అవసరం ఉండదు; 30 వేలమంది నిర్వాసులు కావలసిన అవసరం వుండదు. 18 గ్రామాలనుంచి 1200 మంది గ్రామస్థులు మాత్రమే ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లవలసి వుంటుంది. ఈ ప్రాజెక్టువద్ద మూడు, నాలుగు వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని తయారు చేయవచ్చు. ఈ ప్రాజెక్టువల్ల 80 వేల ఎకరాలకు స్థిరమైన నీటివసతి, 12 వేల ఎకరాల కొత్తభూమికి నీటిసప్లయి సౌకర్యం ఏర్పడుతుంది. దాదాపు రు 50 లక్షుల ఆహారధాన్యాలను అదనంగా పండించవచ్చు. గుణుపూరు ప్రాంతాల దిగువ భూములకూ, వెనుక ప్రాంతాలకూ ఈ ప్రాజెక్టు బాగా ఉపయోగపడుతుంది.

కేంద్ర జలవిద్యుచ్ఛక్తి శాఖ ఆధ్వర్యాన ఈ ప్రాజెక్టు సందర్భంలో జరిగిన దర్యాప్తు నివేదికను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తుంది.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూలై 22: ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో జరిగిన వివిధ సాంకేతిక పరీక్షలలో దిగువ సెంబర్లు గల అభ్యర్థులు కృతార్థులయ్యారని ప్రభుత్వ పరీక్షల కమిషనరీ కార్యదర్శి ప్రకటించారు.

చేనేత పరీక్షలు

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయ శ్రేణి:

గుంటూరు: 8 9 10 12 18 17 18 19 21 22 23 25 28 30 31 34 35 36 39 41 44 52 58 59 61 68 78.

రాజమండ్రి: 110 111 119 121 124 125 127 128 129 130 131 133 138 140 142 149 153 155 157 158 160 162

పుల్లంపేట: 79 80 81 82 86 88 91 93 97 101 104.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ: 167 168 170 171 172 175 179.

వ్యవసాయం

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ లేరు.

ద్వితీయ శ్రేణి:

విశాఖపట్టణం: 363 మాత్రమే.

రాజమండ్రి: 1506 టు 1510 1512 1515.

ఏలూరు: 1742 1744 1746 1749 టు 1753 1755 1756 1758 1759 1762 1764 1766 1767 6546 6547 6549.

బందరు: 2666 మాత్రమే.

విజయవాడ: 3268 3270 3272 3278.

గుంటూరు: 4762 4764 4765 4766 4768 4769 4771 4772 4773 4775 4777 టు 4781 4783 టు 4785 4791 4798 4799 4800 4801 4806.

అనంతపురం: 5904 మాత్రమే.

కడప: 6077 మాత్రమే.

చిత్తూరు: 6284 6285.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

బాపట్ల: 4203-ఎ మాత్రమే.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ. 1045 మాత్రమే.

రాజమండ్రి: 1514, 6543-బి.

ఏలూరు: 1770 1771 1773 1773ఎ 1812 1813 6552.

విజయవాడ: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

గుంటూరు: 4794 4795 4797 4803 4807 4809 4811 4812.

అకౌంటెన్సీ

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి: విశాఖ పట్టణం 666 మాత్రమే.

విజయనగరం: 626 మాత్రమే.

కాకినాడ: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

రాజమండ్రి: 1454 మాత్రమే.

భీమవరం: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

విజయవాడ: 2929 మాత్రమే.

బాపట్ల: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

గుంటూరు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ఒంగోలు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

కర్నూలు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

అనంతపురం: 5886 మాత్రమే.

కడప: 6022 6023 6025.

చిత్తూరు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

తిరుపతి: 6427 మాత్రమే.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి: విశాఖ పట్టణం, విజయనగరం, కాకినాడ, అమలాపురం, రాజమండ్రులలో ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ఏలూరు: 1738 మాత్రమే.

బందరు: 2664 మాత్రమే.

విజయవాడ: 3272 3278.

బాపట్ల: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

చిత్తూరు: 4736 4737 4741.

నెల్లూరు: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

కర్నూలు: 5617 5627.

అనంతపురం: 5891 5893 5897 5901 5902.

కమ్మర్షియల్ ప్రాక్టీస్

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ: 1064 మాత్రమే.

రాజమండ్రి: 1605 మాత్రమే.

ఏలూరు: 1809 మాత్రమే.

భీమవరం: 2151 మాత్రమే.

బాపట్ల: 4088 మాత్రమే.

కడప: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

రాజమండ్రి: 1606 2928.

కమ్మర్షియల్ జాగ్రఫీ

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

ఏలూరు: 1808 మాత్రమే.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ: 681 మాత్రమే.

రాజమండ్రి: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

బ్యాంకింగ్

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ: 1064 మాత్రమే.

రాజమండ్రి: 1605 మాత్రమే.

ఏలూరు: 1809 మాత్రమే.

భీమవరం: 2151 మాత్రమే.

బాపట్ల: 4088 మాత్రమే.

కడప: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

రాజమండ్రి: 1606 2928.

కమ్మర్షియల్ జాగ్రఫీ

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

ఏలూరు: 1808 మాత్రమే.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ: 681 మాత్రమే.

రాజమండ్రి: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

బ్యాంకింగ్

లోయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

కాకినాడ: 1064 మాత్రమే.

రాజమండ్రి: 1605 మాత్రమే.

ఏలూరు: 1809 మాత్రమే.

భీమవరం: 2151 మాత్రమే.

బాపట్ల: 4088 మాత్రమే.

కడప: ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి:

ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి:

రాజమండ్రి: 1606 2928.

సచివాలయంలో ధూమపానం

కొందరిపై కేంద్రప్రభుత్వ నిషేధం

న్యూఢిల్లీ, జులై 23: ప్రభుత్వకార్యాలయాల వరండాలలో వాలవశ్రేణి ఉద్యోగులచే ధూమపానమును నిషేధించారు.

ఇటీవల ఒక వుత్తర్వులో ధూమపానం అమర్యాదకరమనీ, క్రమశిక్షణారాహిత్యమైనదనీ యని భారతప్రభుత్వం విమర్శించారు. వరండాలలో ధూమపానం చేయవద్దని ఇతర ఉద్యోగులనుకూడా కోరారు.

విజయవాడలో పారిశ్రామిక నగరానికి మంత్రి భీగవంతరావు జూలై 21 న శంకుస్థాపన చేశారు. పునాదిరాయికి ఎడమన—శ్రీ మహమ్మద్ మూలానా (పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టరు), శ్రీ కృష్ణారెడి (సూపరింటెండింగ్ ఇంజనీరు). కుడిపక్క—శ్రీభగవంతరావు, ప్రొ. బి. సి. గంగోపాధ్యాయ (కృష్ణాక లెక్చరు)

కాకినాడ పురపాలకులు "చెంచులక్ష్మి" శతదినోత్సవానికి వచ్చిన నటీనటులకు సన్మానం చేశారు—పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ భాస్కరరావు సన్మానప్రసంగం చేస్తున్నారు.

పాలేరుకు జిల్లాముడివద్ద ఆనకట్ట నిర్మాణానికి రు 16 లక్షలు

ప్రభుత్వం చేమంజూరు

హైదరాబాదు, జూలై 23: కందుకూరు తాలూకా జిల్లాముడివద్ద పాలేరుకు ఆనకట్ట కట్టడానికి రు 16 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇప్పుడు ఆ ప్రాంతంలో సాగవుతున్న 2800 ఎకరాలకు స్థిరంగా ఈ ప్రాజెక్టువల్ల నీళ్ళు అందడమే కాక ఇంకా 2800 ఎకరాలకుకూడా నీళ్ళు అందుతివని అంచనా. బిట్రగుంట చెరువుకూ, ఇతర చెరువులకూ ఈ ప్రాజెక్టు నుంచి నీళ్ళు సప్లయి చేస్తారు.

వరంగల్లు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం

వరంగల్లు, జూలై 18: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతరి రంగారెడ్డి ఇక్కడికి మొన్న వచ్చిన సందర్భంలో ఆయన బసచేసిన మంలో వరంగల్లు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ యతిరాజ రావు అధ్యక్షత వహించారు.

శ్రీ రంగారెడ్డి తమ సందేశంలో కాంగ్రెసుపట్ల ఇతోధికంగా ప్రతిష్ఠం కావటానికి కాంగ్రెసు సిద్ధాంతాలు, సంస్థ, కాంగ్రెసు ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధాభ్యుదయ కార్యకలాపాలను వివరించే సాహిత్యమును ప్రచారం చేయటానికి ఒక సంఘాన్నీ, ఆర్థిక సంఘాన్ని అనుబంధ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయవలసినదిగా సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ రాజరాజ నరేంధ్రాంధ్ర భాషా మందిరంలో జరిగిన ఈ సమావేశానికి 22 మంది సభ్యులు హాజరైనారు.

ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వరంగల్లులో తమ శాఖకు నియమించిన సమావేశకర్త ప్రసక్తి వచ్చిందనీ, ఈ నియామకం పట్ల కొందరు సభ్యులు ఆక్షేపణ చెప్పారని తెలిసింది. (స్వ. వి.)

వరంగల్లు జిల్లా కేంద్ర మజ్దూర్ సంఘం

వరంగల్లు, జూలై 18: హింద్ మజ్దూర్ సభ ఆధ్వర్యంలోని మున్సిపల్ మజ్దూర్ సభ, రెవెన్యూ హమ్మాలీల సంఘం; ఎ. జి. మిల్లు కాలనీ మజ్దూర్ సభ; రిక్షా మజ్దూర్ సభ; హోటల్ కార్మికుల సంఘం; తోళ్ళ కార్మిక సంఘం; ఎ. జి. మిల్లు గుమాస్తాల సంఘం; పబ్లిక్ వర్క్సు శాఖ మజ్దూర్ సభ, బండి హమ్మాల్స్ లేబర్ సంఘం, తదితర సంఘాల ప్రతినిధులు శ్రీ జి. రాధాకిషన్ అధ్యక్షతన సమావేశమై, వరంగల్లుజిల్లా కేంద్రసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ పి. ఉమారెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ మన్ మోహన్ సింగ్. ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. రాధాకృష్ణన్ సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు యం. పాల్వేపతి, సి. కోర్నెల్ గారలు. కోశాధికారి: శ్రీ రామమూర్తి, సభ్యులు: శ్రీయుతులు: మహ్మద్ అపల్, రాజవీరయ్య, కోటేశ్వరరావు, మైసయ్య, జాన్, అబ్బాస్ భాయ్, చిన్నయాదగిరి, బుచ్చి కొమరయ్యగారలు. అవసరమైతే ఇద్దరికి తక్కువ గాకుండ సభ్యులను చేర్చుకోవచ్చును. (స్వ. వి.)

కె. ఇ. ఎమ్. ఆసుపత్రి

బోధన సౌకర్యాల ఏర్పాటు

హైదరాబాదు జూలై 23: సికిందరాబాదులోని కె. ఇ. ఎమ్. ఆసుపత్రిని బోధనా సౌకర్యాలుగల ఆసుపత్రిగా మార్చారు గాంధీ వైద్య కళాశాలను దానికి అనుబంధించాలని సంకల్పించారు. కె. ఇ. ఎమ్. ఆసుపత్రిలోని రోగుల మంచాలసంఖ్యను 310 నుంచి 400 కు పెంచారు.

ఉస్మానియా వైద్య కళాశాలనూ, గాంధీ వైద్యకళాశాలనూ వాటికి అనుబంధంగా ఉన్న ఆసుపత్రులనూ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రు 1 కోటి కేటాయించింది. కర్నూలు గుంటూరు విశాఖపట్టణం వైద్యకళాశాలల అభివృద్ధికి కూడా డబ్బు కేటాయించారు.

భీమవరం చేనేత సహకారసంఘం

భీమవరం, జూలై 20: చేనేత సహకారఉత్పత్తి, విక్రయసంఘ మహాజనసభ శ్రీ గొడితాల లక్ష్మయ్య అధ్యక్షతనజరిగింది. పంచాయతీ అధ్యక్షుడు మట్టా నూరారెడ్డి, కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెసుసహాయ కార్యదర్శి శ్రీ బుద్ధారపు సత్యనారాయణ, పెనుగంచిప్రోలు చేనేత సహకారసంఘ అధ్యక్షుడు శ్రీ చెవ్వా చిన్నపుల్లయ్య, కార్యదర్శి శ్రీ కేతిం నారాయణ, మానేజరు శ్రీ పొడుగు మహాలక్ష్మయ్య, డైరెక్టరు శ్రీ చిన్నంరాములు, వచ్చారు.

సభను శ్రీ బుద్ధారపు సత్యనారాయణ ప్రారంభించారు. సంఘ మేనేజర్ శ్రీ మట్టా సత్యనారాయణరెడ్డి జరూఖర్చులపట్టీని సమర్పించారు. శ్రీ పొడుగు మహాలక్ష్మయ్య మాట్లాడారు. సంస్థ నూతన డైరెక్టర్లుగా దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: శ్రీయుతులు గొడితాల లక్ష్మయ్య, శ్రీ గొడితాల సీతారాములు పున్నాలిత్యా పారేపల్లి పెదవెంకయ్య, జిల్లా సీతారాములు, గోనె వెంకటవర్సయ్య, పులగం నాగయ్య.

సామర్లకోట పురపాలక సంఘం

విజయవాడ, జూలై 23: సామర్లకోట పురపాలక సంఘానికి సోమవారం నాడు ఎన్నికలు జరిగినవి. మొత్తం 20 స్థానాలలోనూ 18 స్థానాలను కమ్యూనిస్టులు గెలుచుకున్నారు. మిగతా ఎడు స్థానాలూ కాంగ్రెసు బలపరిచిన అభ్యర్థులకు లభించినవి.

సభ్యులు: శ్రీయుతులు: మహ్మద్ అపల్, రాజవీరయ్య, కోటేశ్వరరావు, మైసయ్య, జాన్, అబ్బాస్ భాయ్, చిన్నయాదగిరి, బుచ్చి కొమరయ్యగారలు. అవసరమైతే ఇద్దరికి తక్కువ గాకుండ సభ్యులను చేర్చుకోవచ్చును. (స్వ. వి.)

"చెంచులక్ష్మి" శతదినోత్సవం

కళాకారులకు సన్మానం

గుంటూరు, జూలై 21: శ్రీ లక్ష్మీ పిక్చర్సుప్యాలెసు, నవయుగ ఫిలిమ్సు, బి. ఎ. ఎస్. ప్రొడక్షన్సు సంయుక్త ఆధ్వర్యమున ఈ వేళ "లక్ష్మీపిక్చర్సు ప్యాలెస్‌లో 'చెంచులక్ష్మి' చలన చిత్రం శతదినోత్సవం జరిగింది. చిత్రం దర్శకుడు శ్రీ బి. ఎ. సుబ్బారావు, నవయుగ ఫిలిమ్సు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ శ్రీనివాసరావు నటీనటులు శ్రీమతులు అంజలీదేవి, సంధ్యాదేవి, శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, రేలంగి వెంకట్రామయ్య, ఎస్. వి. రంగారావు, చిరంజీవి బాబ్జీ ఉత్సవానికి హాజరయ్యారు.

శ్రీ భరద్వాజ ప్రార్థనగేయంతో కార్యక్రమం ప్రారంభమయింది. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. హాలీం సభకు అధ్యక్షత వహించారు. శ్రీ డి. సత్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు. "చెంచులక్ష్మి" దర్శకనిర్మాత శ్రీ బి. ఎ. సుబ్బారావుకు రచయితలు సంగీతదర్శకులు అయిన శ్రీయుతులు సదాశివబ్రహ్మం, సముద్రాల, ఆరుద్ర, కొసరాజు, రాజేశ్వరరావులకు శ్రీ లక్ష్మీపిక్చర్ ప్యాలెసు తరపున సన్మానపత్రం సమర్పించారు. తరువాత విడివిడిగ నటీనటులకు ప్రత్యేక సన్మానపత్రాలు సమర్పించారు.

సభాధ్యక్షుడు చిత్రనిర్మాతలను నటీనటులను అభినందించారు

నటీనటులు తమ సమాధానంలో ఈ చిత్రం శతదినోత్సవం జరుపుకోగలగటానికి ప్రేక్షకులే కారణమనీ, పూర్వము మహారాజులు జమీందారులుపోషించిన యీకళను ఇప్పుడు పోషించవలసినది ప్రజలేనని, చాలచిత్రాలు శతదినోత్సవాలు జరుపుకోగలటంవల్ల ప్రజలలో కళాభిమానం ఎక్కువ పెరుగుతున్నట్లు తెలుస్తోందనీ అన్నారు. శ్రీమతి పద్మినిబిళ్లగారు బహుమతులుపంచిపెట్టారు. లక్ష్మీ పిక్చర్ పాలెసు తరపున, నవయుగ ఫిలిమ్సు తరపున దర్శక నిర్మాత శ్రీ బి. ఎ. సుబ్బారావుకు నటీనటులకు వెండి షీల్డులు బహూకరించారు. బి. ఎ.ఎస్. ప్రొడక్షన్సువారి తరపున నటీనటులకు, లక్ష్మీపిక్చర్ ప్యాలెసువారికి, నవయుగ ఫిలిమ్సువారికి సువర్ణ అశోకస్తంభం బహూకరించారు. శ్రీ లక్ష్మీపిక్చర్ ప్యాలెసువారు నవయుగఫిలిమ్సువారికీ, నవయుగఫిలిమ్సువారు శ్రీ లక్ష్మీపిక్చర్ ప్యాలెసువారికీ ప్రత్యేక బహుమతులు సమర్పించుకున్నారు.

శ్రీ డి. సత్యనారాయణమూర్తి వందనములు సమర్పించారు. (స్వ. వి.)

తేలప్రోలు చేనేత సహకార సంఘం

తేలప్రోలు, జూలై 21: ఈ గ్రామంలోని శ్రీ మార్కండేయ చేనేత పారిశ్రామిక సహకారసంఘం నూతన పాలకవరం ఎన్నికలు నిన్న సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ ఎ. బాలనాగయ్య ఆధ్యక్షతన జరిగాయి. శ్రీయుతులు-జంజనం నారాయణ, తిరువీధుల వెంకటేశ్వరరావు-అధ్యక్ష కార్యదర్శులుగాను, శ్రీయుతులు-పెంటపాటి చిన్నగంగరాజు, చిన్నం సత్యనారాయణ, జంజనం వెంకటేశ్వరరావు, కోట వెంకటరత్నం, పెంటపాటి రామారావు డైరెక్టర్లుగాను ఎన్నికయ్యారు. శ్రీ టి. వెంకటేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

గుంటూరులో రైలు కట్టకు ఓవర్‌బ్రిడ్జి

ఆగస్టు మొదటివారంలో శంకుస్థాపన జరిగే సూచన

హైదరాబాదు, జూలై 23: గుంటూరులో రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఆగస్టు మొదటివారంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేసేసూచన కనిపిస్తున్నది. శంకుస్థాపనోత్సవ సభలో స్థానిక పరిపాలనాశాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్యకూడా పాల్గొంటారు. గుంటూరు పురపాలక సంఘం, రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కలిసి ఈ వంతెనను నిర్మిస్తవి.

హైదరాబాదు-గుంటూరు

త్వరలో ఎక్స్‌ప్రెస్ బసు ఏర్పాటు

హైదరాబాదు, జూలై 23: రాష్ట్ర రోడ్డురవాణా నిర్వహణ సంస్థ ఇటీవల చేసిన నిర్ణయంప్రకారం హైదరాబాదు నుంచి గుంటూరుకు త్వరలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఏర్పాటవు తవని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్ చెప్పారు. నాగార్జున కొండ అవశేషాల మీదుగా ప్రస్తుతానికి ఈ మార్గంలో ఆటునుంచి ఒక బస్సునూ, ఇటునుంచి ఒక బస్సును మాత్రమే నడుపుతారు. అయితే హైదరాబాదునుంచి నాగార్జున సాగరందాకా ఒకబస్సు, నాగార్జున సాగరంనుంచి గుంటూరుకు ఇంకొక బస్సునూ నడిపించాలా లేదా నాగార్జునకొండ అవశేషాలవద్ద గంట ఆగేపద్ధతిలో హైదరాబాదు నుంచి గుంటూరుకు నేరుగా ఒకే ఒకబస్సును నడపాలా అనేవిషయమై రోడ్డురవాణా నిర్వహణ సంస్థ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు.

ఉన్నతపాఠశాల భవన నిర్మాణ సంఘం

ఆత్మకూరు జూలై 19: జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సిబ్బారెడ్డి అధ్యక్షతను పురజనులు, పరిసరగ్రామ పెద్దలు సమావేశమై, బోర్డు ఉన్నతపాఠశాల భవన నిర్మాణానికి ప్రజలవద్ద విరాళాలు వసూలు చేయటానికి నిర్మాణ పర్యవేక్షణకు ఈ దిగువ పక్షులతో ఒక సంఘాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షుడు-శ్రీ మారం రామస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీ కలికి బాలయ్య. కార్యదర్శి శ్రీ జె. సీతారామయ్య, సహాయ కార్యదర్శి-శ్రీ యం. పద్మనాభాచారి కోశాధికారి శ్రీ అత్తులూరి రామస్వామి, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కె. అక్కిరాజు, రామకృష్ణారెడ్డి యన్. యాకుబ్ సాహెబ్, మేదం సుబ్బయ్య, వాగ భూషణరావు బి. చిన్నిశేషన్న, రఘుపతిరెడ్డి.

ఈ పాఠశాలకు జిల్లాబోర్డువారు రైల్వే పెన్షనల్ నిధినుంచి రు 80 వేల భవన నిర్మాణానికి ఇవ్వనిశ్చయించారు ఇక ప్రజలవద్దకు 40 వేలు విరాళాలు సేకరించాలి. గత ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-12.

అధిక శక్తి

ఎక్కువగా పనిచేయుట

మీకు కావాలంటే

మీ మైత్రివిగారె కాల్‌టెక్స్ వ్యాపారివి కలవనుకోండి — అతను అమ్మే పెట్రోలియమ్ పదార్థములు పొందవంటి వట్ట అతిశ్రేష్ఠమైనవి.
అతను దిగువవాటితో మీ కాలయాదల అమిత శ్రద్ధను వహించును:

రోడ్డుమీద నడకకోసం కాల్‌టెక్సుతో

ఎన్-ప్లస్ పెట్రోల్ — ఆర్.పి.ఎమ్. 20-40 స్పెషల్ మోటార్ ఆయిల్ — మార్‌ఫక్ లూబ్రిటెక్షన్

IC-PLUS PETROL — 20-40 SPECIAL RPM MOTOR OIL — MARFAK Lubritection — CALTEX

అదే చక్కలు నేడుచునో చూడుడు!

H. 56

ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారి కుల్టీ వర్క్సులో రెండవ స్పన్‌పైప్ ప్లాంట్ స్థాపించబడ్డంతో సాలీనా 60,000 నుంచి 1,50,000 టన్నుల వరకు స్పన్ ఐరన్ పైపుల ఉత్పత్తి పెరుగగలదు. అదనంగా జరుగగల ఈ ఉత్పత్తి వల్ల సాలీనా 8 కోట్ల రూపాయల విదేశ ద్రవ్య మారకం పొదుపు ఇండియాకు అదా కాగలదు. అత్యధునాతనమైన సాంకేతిక విధానాల వలన రిస్తున్న ఈ యూనిటే ఇండియాలో మొదటి సారిగా 16" నుంచి 27" వరకు వ్యాసం గల ఇనుప పంపులను ఉత్పత్తి చేసింది.

ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్
వర్క్సు: బర్నపూర్ & కుల్టీ

మేనేజింగ్ ఏజెంట్స్:
మార్టిన్ బర్న్ లిమిటెడ్,
12 మిషన్ రో, కలకత్తా

బ్రాంచీలు: న్యూఢిల్లీ - బొంబాయి - కాన్పూరు

IISCO

IIC-68 TG

గంటల పంచాంగం

విలంబనామసం॥ అధిక శ్రావణ శు॥ దశమి 1958 సం॥ జూలై 25 శుక్రవారం
శు॥ దశమి రా 8-6 విశాఖ 17-4 వర్జ్యం 20-55 ల 22-27 కు.
శు॥ ఏకాదశి జూలై 26 శనివారం
శు॥ ఏకాదశి రా 1-32 అనూరాధ 16-10 వర్జ్యం 21-37 ల 23-10 కు.

ఆంధ్రపత్రిక
ఒడలెయని యొనరించిన
నరవర యుత్రియను తన మనంబున కగు ఆ
హారంబు నవి నీయకునిని
నరాయణము నరమదర్మవశముల కెల్లన్
(మహాభారతము
విలంబనామసం॥ అధిక శ్రావణ శు॥ దశమి
శుక్రవారం

రాజ్యాధిపతుల సమావేశం

జపాన్ తీర్మానానికి రష్యా ప్రతిపాదించిన సవరణ లన్నింటిని భద్రతామండలి తిరస్కరించినది. వెంటనే సోవియట్ రష్యా జపాను తీర్మానంపై వీటోను ప్రయోగించినది. భద్రతామండలి సమావేశం నిరవధికంగా వాయిదాపడింది. కాలయాపన లేకుండా కార్యాచరణకు పూనుకోవలసిందని సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ విజ్ఞప్తి చేశారు. లెబనాన్ విషయమై భద్రతా మండలిలో ఏర్పడిన ప్రతిష్టంభన రాజ్యాధిపతుల సమావేశం జరిగేవరకూ తొలగదనే చెప్పవచ్చును. ఈలోపున సోవియట్ రష్యా పశ్చిమాసియాకు సేనలను పంపడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నది. అరబ్ నాయకులు కోరే పక్షంలో స్వచ్ఛంద సైనికులను ఆ దేశాలకు పంపడానికి రష్యా సిద్ధంగా వున్నట్లు శ్రీ కృష్చేవ్ ప్రకటించారు. పశ్చిమాసియాకు రష్యా సేనలు పంపవలసి వస్తే పరిస్థితులు కొంత వరకు అదుపులో వుంటవి. అమెరికా, బ్రిటన్‌లవలెనే రష్యా కూడా సేనలను పంపేపక్షంలో రాజ్యాధిపతుల సమావేశం జరగడానికి అవకాశం వుండదు. భద్రతామండలి గాని, ఐక్యరాజ్య సమితిగాని తృతీయ సంగ్రామాన్ని నివారింపలేదు.

రాజ్యాధిపతుల సమావేశం గురించి అమెరికా, రష్యాలు ప్రతిపాదనలు, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయడంతోనే దాదాపు వారంరోజులు గడిచినవి. పశ్చిమాసియా వ్యవహారాల పరిశీలనకు, పరిష్కార మార్గాల అన్వేషణకు రాజ్యాధిపతుల సమావేశం జరగాలని ప్రథమంగా సోవియట్ రష్యా ప్రధానమంత్రి శ్రీ కృష్చేవ్ సూచించారు. రాజ్యాధిపతుల సమావేశంలో పాల్గొనడానికి అభ్యంతరంలేదు గాని, ఆసమావేశం సమితి అధ్వర్యాన జరగాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవరు సూచించారు. భద్రతామండలి సమావేశానికి, మండలిలో సభ్యత్వం గల రాజ్యాల అధిపతులు హాజరుకావచ్చునని, ఆ సమావేశంలో భారత ప్రధానమంత్రి కూడా పాల్గొనవచ్చునని శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ మాక్మిలన్ సూచించారు. సోవియట్ ప్రధాన మంత్రి ఈ ప్రతిపాదనను యథాతథంగా ఆమోదించలేదు. అమెరికా అధ్యక్షుడు, బ్రిటిషు ప్రధానమంత్రి సూచించిన దేశాల ప్రతినిధులే గాక, అరబ్ రాజ్యాల ప్రతినిధులు కూడా పాల్గొనాలని సోవియట్ ప్రధాన మంత్రి సూచించారు. ఈ సూచనను పశ్చిమ రాజ్యాలు అంత సులభంగా, నిర్నిబంధంగా అంగీకరింపక పోవచ్చును. అరబ్ రాజ్యాల ప్రతినిధులు రాజ్యాధిపతుల సమావేశంలో పాల్గొనడం పశ్చిమ రాజ్యాలకు సమ్మతం కాకపోవచ్చును. అరబ్ రాజ్యాల ప్రతినిధులు పాల్గొనడానికి పశ్చిమ రాజ్యాలు సమ్మతించని పక్షంలో రష్యా రాజ్యాధిపతుల సమావేశానికి అంగీకరింపకపోవచ్చును. పైగా ఇరాక్ ప్రభుత్వ ప్రతినిధి విషయంలో ఉత్పన్నమైన సమస్య పరిష్కారం కాలేదు. ఇరాక్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని పశ్చిమ రాజ్యాలు గుర్తింపలేదు. రష్యా ప్రధానమంత్రి సూచనను పశ్చిమ రాజ్యాలు అంగీకరించినప్పటికినీ ఇరాక్ ప్రాతినిధ్య సమస్యపై అంగీకారం కుదరకపోవచ్చును. రష్యా, అమెరికాలు పరిష్కార మార్గములపై సమాధానానికి రాకలిగినా, రాలేకపోయినా, రాజ్యాధిపతుల సమావేశంపై అంగీకారానికి రాకలిగితే అసలు సమస్యల పరిష్కారానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడగలవు.

కేరళలో విద్యార్థి ప్రదర్శనలు

పుదుక్కోడ్‌పద్ద బాష్పవాయు ప్రయోగం

త్రిచూర్, జూలై 23: పోలీసులు, బస్సుల మీద రాళ్ళు రువ్వటం ప్రారంభించిన విద్యార్థి, ప్రదర్శకులను చెదరగొట్టటానికి పోలీసు ఇవ్వాళ సాయంత్రం పుదుక్కోడ్‌పద్ద బాష్పవాయు ప్రయోగం చేయవలసి వచ్చింది.

ప్రదర్శకులలో ఉద్రేకం హద్దు మీరినందున గుంపులను చెదరగొట్టటానికిగాను బలప్రయోగం చేయక తప్పలేదని ఒక పోలీసు ఉన్నతోద్యోగి చెప్పారు.

మధ్యాహ్నంనుండి విద్యార్థి ప్రదర్శకులు, మరికొందరితో కలిసి ప్రభుత్వ బస్సులను, మరొక యజమానికి చెందిన బస్సులను పికెటింగ్ చేయటం ప్రారంభించారు. పోలీసులు రాగానే కీలక స్థానాలను ఆక్రమించివున్న విద్యార్థులు ఊపిరాడకుండా రాళ్ళురువ్వి పోలీసులను గాయపర్చారు.

సాయంత్రానికి పరిస్థితి చేయిమించి పోయినందున పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. అప్పుడు గుంపులు చెదిరిపోయాయి. ఇందులో అయిదుగురు గాయపడ్డారు.

పర్కిల్ ఇన్‌స్పెక్టరును తన విధిని సరిచేర్చకుండా అటకాయించినందుకు నలుగురిని అధీనంలోకి తీసుకున్నారు.

ఇరింజలకుడ వద్ద కొంతమంది ప్రదర్శకులు కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంపైదాడికి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. పోలీసు వచ్చే సరికి గుంపులు విచ్చిపోయాయిగాని అంతకు పూర్వం కార్యాలయంపై రాళ్ళు రువ్వటం జరిగింది, ఇక్కడ పోలీసులు చెకోలు ప్రయోగం చేశారని విద్యార్థి ప్రతినిధులు చెపుతున్నారు. కీలక స్థానాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

275 మంది విద్యార్థుల అరెస్టు

ఎర్నాకుళం, జూలై 23: ఇవ్వాళ కేరళలోని వివిధప్రాంతాలలో ప్రభుత్వ బస్సులను కార్యాలయాలను పికెటింగ్ చేసినందుకు దాదాపు 275 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

పడవభార్యీల మినహాయింపుకోసం అలెప్పీ విద్యార్థులు ప్రారంభించిన ఆందోళనకు మద్దతుగా ఈ పికెటింగ్ జరుగుతోంది.

ఎర్నాకుళంలో 188 గురిని అరెస్టు చేశారు. విద్యార్థులు ప్రభుత్వబస్సులు, పోలీసు సంచారజీపులపై రాళ్ళు విసిరారు. ఒక బస్సు చెడిపోయింది.

ముగురు పోలీసుధుడు గాయపడ్డారు. కొన్ని బస్సుల టైర్లు గాలి తీసివేసి పక్కలానికి బళ్ళు పడకుండా చేశారు. మధ్యాహ్నం కొంతసేపు ప్రవేటుబస్సు యజమానులు మటంచేరి ఎర్నాకుళం మధ్య బస్సులను ఆపుచేశారు.

వివిధకేంద్రాలలో కొంతమంది విద్యార్థులు తిరవతులకు హాజరుకాలేదు.

మట్టంచేరిలో అరెస్టుచేసిన 39 విద్యార్థులను మాజిస్ట్రేటుముందు హాజరుపర్చారు. వారికి మాజిస్ట్రేటు తిలోరు 10 ల జుల్మానా, లేక 10 రోజుల విడిఖయిదు విధించారు.

"జంట నగరాలకు ఒకే ఒక నగరపాలక సంఘం వద్దు"

సికిందరాబాదు నగరపాలక సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 23: హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలు రెండింటినీ కలిపి ఒకే ఒక నగరపాలక సంఘాన్ని ఏర్పాటుచేసే ఆలోచనను తమ నగరపాలకసంఘం వ్యతిరేకిస్తోందని సికిందరాబాదు నగరపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావు చెప్పారు.

సికిందరాబాదు నగరపాలక సంఘం అధ్యక్షుపదవిలో శ్రీ విశ్వనాథరావు ఉంటే గడువు ఈనెల 31 తో పూర్తి అవుతుంది. తాను అధ్యక్షుడుగా ఉండగా నగరపాలక సంఘం చేసిన అభివృద్ధి పనులను శ్రీ విశ్వనాథరావు ఇట్లా వివరించారు: "దాదాపు ఇతర నగరపాలక సంఘాల స్థాయికి రావడానికి వీలుగా నగరంలో రకరకాల వాణిజ్యాలు చేసేవారూ చెల్లించవలసిన అనుమతి ఋసుంను పరిశీలించాలని సికిందరాబాదు నగరపాలక సంఘం సంకల్పించింది. నగరపాలక సంఘం ఏర్పాటు చేస్తున్న కార్యాలకు తగ్గట్టుగా— ఇప్పటి ఆనుమతి ఋసుంలు లేవు."

"నగరపాలక సంఘ కార్యాలయ భవనం పథకాన్ని ప్రభుత్వ పట్టణ అభివృద్ధిశాఖ నిపుణులు ఆమోదించారు. భవన నిర్మాణంపని త్వరలో ప్రారంభమవుతుంది—రు 8 లక్షలు అవుతుందని అంచనా. 750 మంది కూర్చునేందుకు స్థలం ఉండే పురమందిరం కూడా ఉంటుంది."

"సికిందరాబాదు నగరంలో తగిన చోట వైజ్ఞానిక ప్రదర్శన మందిరాన్ని నిర్మించితే బాగుంటుందని సంగీత నాటక అకాడమీ నుంచి వచ్చిన ప్రతిపాదనను కూడా నగరపాలక సంఘం పరిశీలిస్తోంది."

కె.ఇ.ఎమ్. ఆసుపత్రికి అనుబంధంగా వైద్యకళాశాలను ప్రారంభించాలని ప్రభుత్వం సంకల్పించినందుకు శ్రీ విశ్వనాథరావు సంతోషం ప్రకటించారు. వైద్యకళాశాలకు భవనస్థలాన్ని నగరపాలక సంఘం విరాళంగా ఇచ్చిందని చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "సికిందరాబాదు శివార్లలోని కొన్ని ప్రాంతాలను నగరపాలక సంఘం అధీనంలోకి మార్చే విషయమై హైదరాబాదు జిల్లా అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి."

"నగరంలో మంచినీటి సౌకర్యం అభివృద్ధికి ఈయేడు రు 6 లక్షలు నగరపాలక సంఘానికి ప్రభుత్వం మంజూరు చేసింది. పని త్వరలో ప్రారంభమవుతుంది. 15 సంవత్సరాల వ్యవధిన, అద్దె కొనుగోలు పద్ధతిలో, నగరంలోని నగరపాలక సంఘం నివాస గృహాలన్నింటినీ వాటిలో అద్దెకు ఉంటున్నవారికి అమ్మివేసే పథకం తుదినిర్ణయాలు ఒకటి రెండు నెలల్లో జరుగుతవి. తక్కువ ఆదాయాల వారి నివాసగృహాల నిర్మాణ పథకం ప్రకారం మ్రేడు పల్లిలో 14 ఇండ్లను నగరపాలక సంఘం కట్టించి నగరపాలక సంఘ ఉద్యోగులకు ఇచ్చింది. ఇంకా 125 ఇండ్లు కట్టించే పథకం పని ప్రారంభంకానున్నది. భారత ప్రభుత్వం పథకాన్ని ఆమోదించింది. కనుక గయాదీన్‌బాగ్, గోల్కొండరయ్య భూములు, బోయిగుడా లలో మురికివాడలను బాగుచేసేపని ఈయేడు జరుగుతుంది. మొండా బజారులో రద్దీ తగ్గించడానికి వీలుగా పండ్లు అమ్మేవారికి ప్రత్యేకంగా దుకాణాలను ఏర్పాటు చేయిస్తున్నాము."

భూమిలోకి మురికినీరుపోయే పద్ధతిని "ఫ్లష్ లెట్రిన్" లను కట్టించుకోడానికి పౌరులు అంత ఉత్సాహం చూపించకపోతున్నందుకు శ్రీ విశ్వనాథరావు విచారం ప్రకటించారు. సులభి వాయిదాలుగా డబ్బును చెల్లించే పద్ధతిలో ఇటువంటి కక్కసులను కట్టిస్తానని నగరపాలక సంఘం అంటున్నా ఇండ్ల యజమానులు అందుకు ఉత్సాహం చూపించడం లేదు.

ఇటీవలనే యేర్పడిన గరీబునగర్, శాస్త్రాచార్ వాడి, బీగంపేట వంటి ప్రాంతాలకు పారిశుద్ధ్య సౌకర్యాలను విస్తృతంచేశారు. తక్కువ ఖర్చుతో చికిత్స చేసేందుకు నగరపాలక సంఘం ఏర్పాటు చేసిన చికిత్సాలయాలు సంతృప్తికరంగా పనిచేస్తున్నవని నగరపాలక సంఘం అధ్యక్షుడు అన్నారు.

వ్యాపారస్థుల విజ్ఞప్తులను దృష్టిలోకి తీసుకోడానికి వీలుగా, హైదరాబాదు నగరపాలక సంఘం తయారుచేసిన పద్ధతిలో "ఆక్యాయ్" పన్నును సవరించడానికి సికిందరాబాదు నగరపాలక సంఘం సుముఖంగా ఉన్నదని శ్రీ విశ్వనాథరావు చెప్పారు.

జంటనగరాల నగరపాలక సంఘాలను కలిపివేసే ఆలోచనను సికిందరాబాదు నగరపాలక సంఘం వ్యతిరేకిస్తోందంటూ శ్రీ విశ్వనాథరావు ఇట్లా చెప్పారు: "ప్రజాస్వామిక సంప్రదాయాల ప్రకారం పరిపాలన బాగా జరగడానికే గాక సమర్థవంతంగా పరిపాలన జరగడానికికూడా చిన్న చిన్న పరిపాలనా నిర్వహణ ప్రాంతాలు ఉండడం అవసరం. జనాభా తక్కువైనందున భారత ప్రభుత్వం అమలుజరిపే పథకాల ప్రయోజనాన్ని సికిందరాబాదు నగరపాలక సంఘం పొందలేకపోతుందని అనడం నిజంకాదు. నగరపాలక సంఘం అనేది సికిందరాబాదు పౌరులకు తెలుసుకుంటున్నదగ్గరగా ఉన్నదని అనడంకూడా సరికాదు."

పౌరులు ప్రతినిధులకు శ్రీ విశ్వనాథరావు ఈ సంగతులు చెప్పివస్తుడు కమిషనర్ శ్రీ మధురీ కూడా అక్కడే ఉన్నారు. నగరపాలక సంఘసభ్యులకు శ్రీ విశ్వనాథరావు విందుచేశారు. ఇది పరకటి నగరపాలక సంఘ అధ్యక్షులు శ్రీయుతులు ఎన్. ఆర్. వెంకటేశం, పరుమూర్తి, రంగపాండు, ముకుందదాస్ మలాసీగారలు కూడా విందుకు వచ్చారు.

సికిందరాబాదు నగరపాలక సంఘం కొత్త అధ్యక్షునిఎన్నిక ఈ నెల 31 న జరుగుతుంది.

హైదరాబాదు వార్తలు

అధికాహారోత్పత్తికి 5 కోట్లు అవసరం

అభివృద్ధి కార్యక్రమ పరిశీలనకు శ్రీ నవాబ్‌సింగ్ నాయకుడుగా ప్లానింగ్ కమిషన్ నియమించిన బృందం జూలై 22 న రాజోలిబండ ప్రాంతానికి వెళ్లారు. ఇంతకుముందు ఈ బృందం తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు.

ప్లానింగ్ కమిషన్ సలహాదారుడు శ్రీ యస్. వి. రామమూర్తి, ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర అధికాహారోత్పత్తి కార్యక్రమం కోసం రూ 5 కోట్లు కేటాయించాలని సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

నాగార్జున సాగరంకోసం ఇచ్చే అప్పు

నాగార్జున సాగరం ప్రాజెక్టులాంటి వనరుల నిర్మాణంకోసం ఇచ్చే ఋణాలపై కేంద్రప్రభుత్వం వడ్డీ వసూలు చేయరాదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు. వడ్డీ వసూలు మూలాన ఖర్చులు పెరిగి నిర్మాణాలకు దెబ్బతగులుతుందని వీరినూచన. నాగార్జున సాగరానికి ఎక్కువధనం కేటాయించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కేంద్రాన్ని అభ్యర్థించారు.

బహిరంగ కారాగారాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఖైదీలను కారాగారాల్లోనే పెటిఉంచక, వారిని అభివృద్ధి కార్యక్రమాల్లో ఈపయోగిస్తున్న పద్ధతులను పరిశీలించడానికి వెళ్లిన ఉద్యోగి, ఒకని పేరికను సమర్పించినట్లు న్యాయమంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడు తెలియజేశారు. ఖైదీలచేత నాగార్జునసాగరంవద్ద పనిచేయించడం విషయమై, ఈ నివేదికను ఆధారం చేసుకుని, ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పాడేరు నుంచి ఒరిస్సా కు రోడ్డు

పాడేరునుంచి హుకుంపేట కించుమండలమీదుగా ఒరిస్సా సరిహద్దుకు రోడ్డు వేయడానికి ప్రభుత్వం 7 లక్షలు మంజూరు చేశారని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

జగిత్యాలనుంచి ధర్మపురికి (కరీంనగరంజిల్లా) రోడ్డు వేయడానికి రు. 1050 వేలు మంజూరు చేసినట్లు కూడా మంత్రి చెప్పారు.

కొత్తగూడెంకు సర్దార్ స్వరన్‌సింగ్ రాక

కేంద్ర ఉక్కు, గనుల, శాఖామంత్రి సర్దార్ స్వరన్‌సింగ్ 28 న సింగరేణి గనులను తనిఖీచేస్తారు.

మంత్రి హైదరాబాదుకు 25 న వస్తారు. గనులకు రూ 850 లక్షలు ఇవ్వాలని కేంద్రానికివచ్చిన ప్రతిపాదన పరిశీలన కోసం సర్దార్ స్వరన్‌సింగ్ వస్తున్నారు.

వేతనాల సంఘ నివేదిక సెప్టెంబర్‌లో

గుమాస్తాల జీతాల సమస్యపై విచారణ జరుపుతున్న వేతన సంఘం సెప్టెంబరు 15 కు నివేదిక సిద్ధం చేస్తుందని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఆగస్టు 1 న ఈ సంఘం పనిచాలయి గుమాస్తాలసంఘం, రాష్ట్ర యస్. జి. ఓ. ల సంఘం సమర్పించే విజ్ఞాపనలను స్వీకరిస్తుంది.

ఈ లోగా తాత్కాలిక సిఫార్సులను చేయరని తెలుస్తున్నది.

ఓ.యస్. యస్. యల్.సి

హైదరాబాదు, జూలై 25: మార్చి 1958 లో ఓరియంటల్ సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్షకు వెళ్ళినవారు తిరిగి అక్టోబరు 1959 లో పరీక్షకు వెళ్లదలచినట్లయితే రూ 16 ప్రభుత్వ ట్రెజరీలోకట్టి, ఆచలానుతో పాటు దరఖాస్తు పత్రాలను తేదీతగ పత్రాలను జులై 31 లోగా, సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శికి (కింగ్ కోఠిరోడ్డు, హైదరాబాదు) పంపుకోవాలని ప్రకటిస్తున్నాము. వివరాలను జులై 10 నాటి అంధ్రగెజెట్‌లో ప్రచురించారు.

మనిషి అబద్ధమాడినా పరిస్థితులు అబద్ధమాడవు

హైకోర్టు న్యాయమూర్తుల హెచ్చరిక

హైదరాబాదు, జూలై 23: మనిషి మనుషులపట్ల సాక్ష్యాలు అబద్ధం చెప్పవచ్చు; లేదా వారి మనస్సులకు అసలు సంగతులు అందక అబద్ధం చెప్పవచ్చు; లేదా ఒక్కొక్క సందర్భంలో కాదాలని సాక్ష్యాలు అబద్ధం చెప్పవచ్చు. ఇది నిజమే. పరిస్థితులు అబద్ధం చెప్పవు కానీ వాస్తవానికి విభిన్నమైన రూపాన్ని అవి తరుచు కలిగిస్తూంటాయన్న సంగతిని విస్మరించరాదు. అందుకనే, కేవలం పరిస్థితులే సాక్ష్యంగా నేరం జరిగిందనీ, ముద్దాయియే నేరం చేసి ఉంటాడనీ నిగూఢపిందడానికిమాత్రమే కాక ముద్దాయి నేరస్థుడనేదేకాక, సాక్ష్యం ఆధారంగా ఇంకొక నిర్ణయమేమైనా జరిపే వీలుఉన్నదా అని న్యాయస్థానాలు మీమాంస చేస్తుంటవి."అని చోటీ నిరంజన్‌బీకి వల్లగొండ జిల్లా సెమన్నుజడ్జి విధించిన యావజ్జీవితశిక్షను రద్దుచేస్తూ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పి. జగన్మోహనరెడ్డి, సంజీవరావునాయుడుగారలు అన్నారు.

ఈ అభియోగంలో నేరారోపణలు చెప్పిన వివరాలివి: "చోటీ నిరంజన్‌బీ బజే నిరంజన్‌బీ అక్క చెల్లెళ్ళు. ఇరువురు పాలకుర్తి-వల్లగొండజిల్లా తూర్పు గ్రామంలో ఉంటున్నారు. బజే నిరంజన్‌బీ భర్త చనిపోయినాడు. ఆ భర్త సోదరుడు మహమ్మద్ ఖాసిమ్. ఖాసిమ్ కొడుకు మహమ్మద్ జహంగీర్. అతని వయస్సు 7 సంవత్సరాలు. అతని హత్యకు సంబంధించినదే ఈ అభియోగం. ఈ హత్యకు పూర్వం కొన్ని నెలల కిందట ఖాసిమ్ అతని వదిని బజే నిరంజన్‌బీ పోట్లాడుకొన్నారట. 1956 జూన్ 11 న పిల్లవాణ్ణి చోటీ నిరంజన్‌బీ ఆ గ్రామం చెరువులోని ఒక బోండ వద్దకు తీసుకువెళ్లి అందులో వాణ్ణి ముంచివెయ్యాలని ప్రయత్నించింది. చాకలిరాములు అనే 11 సంవత్సరాల వయస్సు పిల్లవాడు అదంతా చూచి ఏమిచేస్తున్నావని ఆమెను అడిగాడు. అంతటితో జహంగీరును ఆమె యొంకటపురంకు తీసుకువెళ్ళింది. ఆ సంగతి బుక్కయ్యకుచాకలిరాములు చెప్పాడు. బుక్కయ్య ఆమె వెంట తిరుముకు వెళ్ళాడు. రాములు బావితో పిల్లవాణ్ణి పడేశానని బుక్కయ్యతో ఆమె చెప్పుకున్నది. బుక్కయ్య వెళ్ళి ఆ సంగతిని పిల్లవాడి తండ్రికి చెప్పాడు. ఆ తరువాత శవాన్ని వెతుక్కొచ్చారు."

"ముద్దాయి తెలివితక్కువ మనిషి. తన సహోదరి ప్రోద్బలంపై నేరం చెసింది."

నేరం చేసినట్లు కింది కోర్టులో ముద్దాయి ఒప్పుకొన్నది. కానీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు అట్లా చెప్పమన్నందున కింది కోర్టులో అట్లా చెప్పానని సెషన్సులో అన్నది.

నేరారోపకుల తరఫు ముగురు సాక్షులమీదా ఆధార పడడానికి వీలు లేదని తీర్పులో న్యాయమూర్తులు అన్నారు. తీర్పులో ఇంకా ఇట్లా ఉన్నది: "జహంగీర్ చిన్నినయోక్కొన్నల్లని నిక్కరూ వేసుకొన్నాడని ఉన్నది. తన కొడుకును చంపేశారన్న సంగతి తెలియగానే బావిదగ్గరకు ఖాసిమ్ పరుగెత్తగా ఇంటోకి వెళ్ళవడం ఆశ్చర్యంగా ఉన్నది. పిల్లవాణ్ణి కాపాడుదామని అనుకోకుండా ముద్దాయిని చుక్కయ్య తిరుమకు వెళ్ళడం కూడా ఆశ్చర్యం కలిగిస్తోంది. ముద్దాయి తెలివితక్కువదనీ యర్రగడ్డాలోనికి పిచ్చి ఆసుపత్రిలోని ఆడడాక్టరు ధృవపత్రం ఇచ్చింది. ప్రమాదవశాత్తు పీహెంగరీ బావిలో పడిఉండవచ్చు. తెలివితక్కువది కనుక బహుశా ముద్దాయి అక్కడ నుంచోని చూస్తూ ఉండి ఉండవచ్చు. అంతలో బుక్కయ్య అక్కడికి వెళ్ళి ఆమెనుచూచి ఉండవచ్చు. ముద్దాయి నేరం చేసినట్లు ఋజువుకాలేదు. ఆమెను వదలి పెట్టవలసిందిగా ఆదేశిస్తున్నాము."

ప్రభుత్వం తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరూ ముద్దాయి తరఫున శ్రీ సీతారామరెడ్డి వాదించారు.

రెంటచింతలకు విద్యుచ్ఛక్తి సప్లయి

డబ్బు మంజూరు

హైదరాబాదు, జూలై 23: రెంటచింతలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు రు 8 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు. రెంటచింతలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేస్తే అక్కడ పౌరులకు సౌకర్యం యేర్పడ్డంతోపాటు రాతిపరిశ్రమ అభివృద్ధిచెందే అవకాశం కూడా ఉంటుందని మంత్రిఅన్నారు.

రాష్ట్రప్రభుత్వ న్యాయవాదుల నియామకం

హైదరాబాదు, జూలై 23: హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన శ్రీ డి. మునికిష్టయ్య స్థానంలో పబ్లిక్ ప్రాసిక్యూటరుగా శ్రీ ఆర్ వి. రామారావును ప్రభుత్వం నియమించిందని తెలిసింది. పబ్లిక్ ప్రాసిక్యూటరు విధులను ఇంతవరకూ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మీర్జా మాస్తున్నారు.

ఇంతవరకూ ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేసిన శ్రీ ఎమ్. శేషాచలపతి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైనందున ప్రభుత్వ న్యాయవాదిగా శ్రీ ఎస్. ఎస్. రాఘవన్ నియమితులవుతారు. వారు కాక శ్రీయుతులు ఎమ్. ఎస్. రామచంద్రరావు, పి. రామచంద్రారెడ్డి గారలుకూడా ప్రభుత్వ న్యాయవాదులుగా నియమితులవుతారని తెలుస్తున్నది.

హైదరాబాదులో జననమరణాలు

హైదరాబాదు జూలై 24: 1958 మే నెలలో హైదరాబాదు నగరపాలక సంఘం శివార్లలో 947 మంది నుగపిల్లలు పుట్టారు. 787 మంది ఆటపిల్లలు పుట్టారు. 275 పురుషులు బాలురు మరణించారు. 275 మంది స్త్రీలు మరణించారు.

జీవితంనుంచి నేను నేర్చుకున్న గుణపాఠం

రచన: శ్రీ భీమసేన్ సాచార్ అనువాదం: కొవ్విడి శ్యామం

భవాన్స్ జర్నల్ వారు, జీవితంనుంచి నేను నేర్చుకున్న గుణపాఠం యేమిటి అనే శీర్షికపై ఒక చిన్న వ్యాసం వ్రాయమని నన్ను గౌరవించారు. ఈ విషయానికి సంబంధించిన తలపులను నెమరువేసుకున్నప్పుడు, సాధారణ పరిస్థితులలో, పిల్లలను యథార్థమైన రీతిని పెంచి పెద్దచేసే సమస్యకంటే ప్రముఖ సామాన్య ఆక్రమించగలిగినటువంటిది మరేదీన్నీ లేదేమో అనిపిస్తుంది. సాంఘిక వ్యవస్థను పిల్లలు పునాదిరాళ్ళవంటి వాళ్ళు గనక వారి పురోభివృద్ధికి అవసరమయిన కొన్ని సూచనలను పాఠకుల దృష్టికి తెస్తున్నాను.

1

(i) జీవితంలో మానవుని యెల్లప్పుడూ ఎడబాయకుండావుండే సహచారి తన దృఢమైన ఆరోగ్యమైన శరీరం. అందుచేత పిల్లలను అతి సుకుమారులుగానూ, దుర్బలులుగానూ తయారు చెయ్యడం చాలా అపచారం. బతుకు బాటలో వ్యక్తమయే ఒడుదుడుకులను, కాయకష్టాన్ని భరించగలిగే శక్తిని ఆ పిల్లలలో మనం యినుమడింప జేయవలసి వుంటుంది. జీవితంలోవుండే కష్టనష్టురాలను సహించడానికి శక్తిలేనివారి పట్ల యీ ప్రపంచానికి సానుభూతి లేదు. ప్రమాదభరితములయిన పన్నివేళలనుసూడా అవసరమయినప్పుడు పిల్లలు యెదుర్కొనేటట్టు చెయ్యాలి. ఆటలవంటి క్లిష్టపరిస్థితులలో వారి కళేవరాలు స్వల్పమైన గాయాలుగాని కళేంకంగాని తినిలినపుడు వాటిని చూసి విచారిందడానికి బదులు మనం గర్వించాలి. ఎందుచేతనంటే, బాల్యంలో యీ చిన్న గాయాలవల్ల, కళేంకాలవల్ల కలిగిన అనుభవంవల—వారు పెద్దవారయిన తరువాత జీవితంలో సంభవించే అపాయాలను తప్పించుకోగలుగుతారు. ఈ అనుభవంవలన మానవునకు ప్రబలవిరోధులైన భీతికి తనము, భయము అనేవి రెండూ పసివాని హృదయంలో నశించిపోతాయి.

(ii) ప్రారంభదినంనుంచీ బాలబాలికలకు యే కాగ్రత అలవడేటట్టుగా వారికి శిక్షణ యివ్వాలి. దినపైనా నిశితంగా పరిశీలించేకీ, చూసినదానిని సత్యంగా అర్థంచేసుకుని పంటపట్టించుకునే శక్తి, తన అభిప్రాయాలను సమర్థనీయంగా వ్రాయడానికి పిల్లలకు అలవడేటట్టు చెయ్యడానికి పెద్దలు తగిన సహాయం చెయ్యాలి. తన అభిప్రాయాలను ఉచితరీతిని సుస్పష్టంగా వెలువరించగల సమర్థత లేకపోవడంచేతనే చాలా మంది జీవితాన్ని మొదట వక్రంగా ప్రారంభించినప్పటికీ తరువాత వారి జీవితాలను విపరీతాలుగా చేసుకుంటున్నారు.

(iii) దయచేసి పిడ్డ తన పాఠశాలను తీఱుచుగా కూర్చుండడానికే యేర్పాటు చెయ్యండి. అవకాశమయితే పిడ్డ తన చదువును పూర్తిచేసేవరకూ ఆ పిడ్డను ఒక పాఠశాలలో వుండడానికి ప్రయత్నించండి. తీఱుచుగా పాఠశాలను మార్చివేట్టయితే పిడ్డయొక్క విజ్ఞానం లోతుగా వేళ్ళుపాతుకుని దక్కకుగా పెంపొందడానికి అవకాశం వుండదు. ఎలప్పుడూ దొర్లిపోతూవుండే జాయి జాచును యేవిధంగా కేరిందలేదో, అవిధంగానే తీఱుచు పాఠశాలను మార్చే విద్యార్థి తన విజ్ఞానాన్నికూడా పెంపొందించుకోలేడు.

(iv) తల్లిదండ్రులు, కుటుంబంలోని యితర ప్రముఖులు ఆదరించే కార్యాలు, వారి అలవాట్లు పసిపాప సున్నితమైన మనోవీధిలో దృఢంగా నాటుకుపోతాయి. ఆ సమయంలో పసిపాప మనస్సులో అంతర్గతమైన భావాలను తుడిచివేయడానికి మనిషెవ్వరికీ సాధ్యంకాదు. అందుచేత కుటుంబంలోని పెద్దలు పసివాళ్ళ కాదర్శప్రాయమైనరీతిని సందర్శించవలసి వుంటుంది.

2

పాఠశాలనితో సంప్రదించవలసిన మరొక ఆలోచనీయమైన విషయం బంధువులుగాని స్నేహితులుగాని భద్రపఱచిన సొమ్మును గ్రహించి దానితోనే జీవితం గడపడంవల్ల సామాన్యంగా లేకపోయినా ప్రయోజనం వుండదు. కష్టపడకుండా సుఖపుగా వచ్చేడబ్బువల్ల మితిమీఱి వ్యాపారం చెయ్యాలనిగాని, మితిమీఱి నుదుపు పెటాలనిగాని వుద్రేకం కలుగుతుంది. ఈవిధంగా చేసినట్లయితే, ఆ భద్రపఱచిన ధనాన్ని వాడుకునే వ్యక్తికి ముప్పు సంభవింపవచ్చును.

3

మానవుడుకల ఆస్తులలో మిక్కిలి విలువగల ఆస్తి అతని బుద్ధి ప్రవర్తన. మోసమూ, ద్రోహమూ, అనుమానమూ, మొండితనమూ మొదలైనవి మన సంఘాన్ని కలుషితం చేసి రూపురూపుతున్నాయనేది నిర్వివాదమైన విషయం. కాని, త్రికరణశుద్ధిగా పనిచేసే శీలవంతులైన వ్యక్తులు యెప్పుడూ ప్రజలమన్నవలపాత్రులౌతారు. శ్లాఘించడ మంటే యేమిటో యెఱుంగని మనిషీకూడా ఆ వ్యక్తిని మెచ్చుకుంటాడు. మీ

అరబ్ రాజ్యాలూ పాల్గొనాలి

(1 వ పేజీ తరువాయి)

మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనాలని బ్రిటిష్ వారు కూడా అభిప్రాయపడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

అయితే సభ్యత్వం లేని ఏయే రాజ్యాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించాలో నిర్ణయించుకో వలసింది భిద్రతా మండలేనని బ్రిటిష్ వర్గాలలో కొందరు అంటున్నారు.

శ్రీ కృష్చేవ్ లేఖ, బ్రిటిష్ విశేషాంగ కార్యాలయానికి చేరకముందే, మాస్కో రేడియో ప్రకటించింది. అందువల్ల విజ్ఞాంగళాళు ప్రతినిధి, లేఖ అందేవరకూ ఏమీ చెప్పజాలనన్నారు.

మండలి సమావేశం సోమవారమే జరపవచ్చు

సమితిలోని సోవియెట్ ప్రతినిధి శ్రీ ఆర్కెడీ సొబొలేవ్, ఈరాత్రి సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డ్‌ను కలుసుకొని భిద్రతా మండలి ప్రత్యేక సమావేశాన్ని వచ్చే సోమవారం వాడు జరపాలన్న తమ ప్రభుత్వ ఉద్దేశాన్ని తెలియజేశారు.

అగ్రరాజ్యాధి నేతలతో సోమవారం వాడే మండలి ప్రత్యేక సమావేశాన్ని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయవచ్చని ఇబ్బంది ఏమీ ఉండదని, సమితి ప్రధాన కార్యదర్శికి సన్నిహితులైన వారు చెబుతున్నారు.

అగస్టు 4 దాకా ఈ సమావేశం జరపడానికి వీల్లేదని శ్రీ హామర్షెల్డ్ అన్నట్లు, ఒక రేడియోలో వెలువడ్డ వార్త అర్థం లేనిది అని వీరన్నారు.

ఫలానా లేదిని మండలి సమావేశం జరపాలని, శ్రీ హామర్షెల్డ్ ఏ ప్రయత్నమూ చేయడం లేదని, సమావేశంలో పాల్గొనే వారందరికీ యే రోజే అనుకూలంగా ఉంటే, ఆ లేదినే జరపవచ్చని వీరు చెప్పారు.

మండలి సమావేశం సోమవారం వాడే జరగాలని మీరు ప్రతిపాదిస్తున్నారా అని రాయిటర్ విలేఖరి, సోవియట్ ప్రతినిధి శ్రీ సొబొలేవ్‌ను అడిగగా, ఆది కృష్చేవ్ సూచన, అందరికీ అంగీకారంగా ఉంటే లేదినిగురించి ఆలోచించడానికి సోవియట్ ప్రభుత్వం సిద్ధమే అని జవాబు చెప్పారు.

శ్రీ నెహ్రూకు కృష్చేవ్ లేఖ

భద్రతామండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి తమ అంగీకరించిన సంగతి తెలుపుతూ, సోవియట్ ప్రధాని శ్రీ కృష్చేవ్ భారత ప్రధాని శ్రీ నెహ్రూకు ఈ దినపు లేఖ వ్రాసినట్లు మాస్కో రేడియో ప్రకటించింది. గౌరవనీయులైన ప్రధానమంత్రి:

భారత రాయబారి శ్రీ మీనన్, మా లేఖను జూలై 21 న మాకు అందజేశారు. ఇంతత్వరగా జవాబు వ్రాసినందుకు, నేను సోవియట్ ప్రభుత్వం తరఫున మీకూ, భారత ప్రభుత్వానికీ కృతజ్ఞత తెలుపుతున్నాను. ఇటీవల పశ్చిమాసియాలో తెచ్చిపెట్టిన పరిస్థితి గురించి, అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొనిపడిన ప్రమాదాన్ని రాయబారాల ద్వారానైనా వారించడానికితక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరాన్నిగురించి, మన అభిప్రాయాలు ఒకటేఅయినందుకు సంతృప్తిగాఉంది.

రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ భారతదేశాల అధినేతల సమావేశంలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం అంగీకరించడం మాకు సంతోషం కలిగించింది.

జూలై 19 న నేను వ్రాసిన ఉత్తరాలకు శ్రీయుతులు ఐసెన్‌హోవర్, మాక్మిలన్, డిగాలీలనుండి ప్రత్యుత్తరాలు వచ్చాయి.

భద్రతామండలిలో నే, అధినేతల శిఖరసమావేశం జరగాలని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ సూచించారు. ఈ సూచన మాకు అంగీకారయోగ్యంగా ఉంది. భద్రతామండలిని త్రోసి రాజన కూడదని ఇదివరకే సోవియెట్ ప్రభుత్వం జూలై 19 వ్రాసిన లేఖలో స్పష్టం చేసి ఉంది.

ఐసెన్‌హోవర్, డిగాలీల ప్రత్యుత్తరాలను బట్టి, అధినేతల సమావేశం వారికి సమ్మతమేనని స్పష్టమౌతోంది.

ఎట్లాగైనా సమావేశం జరగడమే ముఖ్యం

శాంతి సంరక్షణకు జరూరుగా పరిష్కారాలు కుదిరడం అవసరంగాబట్టి రాజ్యాధి నేతలు, ఏవిధంగానైనా సమావేశమవుతున్నారన్నది అంతి ముఖ్యంగాదని మా నమ్మకం. పశ్చిమాసియాలో ప్రశాంతిస్థితి నెలకొల్పడానికి, అంతర్జాతీయ ఉద్రిక్తతలను ఉపశమింప చేయడానికి శాంతిని బలపర్చడానికి, సాధ్యమైనంత త్వరగా సరియైన పరిష్కారం కలిగేందుకు అధినేతలు సమావేశమవడం ప్రధానం.

తర్కానలు అక్కరేదు

ముందుగా సమాధానం కుదిరి తీరిప్పుడు మండలి ప్రత్యేక సమావేశంలో తర్కానలేవీ ప్రతిపాదించకూడదని, అభిప్రాయభేదాలను ఓట్లద్వారా తేల్చుకోడంకన్నా, ఒప్పందం కుదుర్చుకోనడమే సమావేశం అసలు లక్ష్యమని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ పలుడించిన అభిప్రాయంతో మేమూ ఏకీభవిస్తున్నాము.

శాంతి సంరక్షణకోసం, త్వరగా నిర్మాణాత్మకమైన నిర్ణయాలు కుదుర్చుకొనేందుకు, రాజ్యాధి నేతలు కేవలం అధికారికంగా సేగాకుండా, ఇష్టాగోష్ఠిగా పరస్పరం సమాలోచించుకొనే అవకాశం ఉంటుందని సోవియట్ ప్రభుత్వం భావిస్తోంది.

శ్రీ నెహ్రూ పాల్గొనాలి

మండలి ఈ ప్రత్యేక సమావేశంలో మామూలు విషయాలుగాకుండా, శాంతి భద్రతలకు సంబంధించిన ప్రధాన సమస్యలు చర్చకు వస్తాయిగాబట్టి, ఆసియాలోని పెద్ద దేశాలలో ఒకటైన శాంతి కోసం కృషి చేసే దేశంగా సమస్త ప్రపంచాదరం పొందిన భారతదేశాన్ని కూడా మండలి చర్చలకు ఆహ్వానిస్తే సముచితంగా ఉంటుందని మా అభిప్రాయం.

పశ్చిమాసియా పరిస్థితి పరిశీలన కై రాజ్యాధి నేతల సమావేశంలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం అంగీకరించినందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

అయితే ప్రధాన మంత్రి: మీరితే స్వయంగా, ఈ మండలి సమావేశంలో పాల్గొనడం చాలా సమంజసంగా ఉంటుందని మేము భావిస్తున్నాం.

బ్రిటిష్, ఫ్రెంచి ప్రధానులు, అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సమ్మతించారుగాబట్టి మీరుకూడా ఒప్పుకొంటారన్న నమ్మకంతో సోవియట్ ప్రభుత్వంతరఫున మంత్రిమండలి అధ్యక్షుడు ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఈ ఐదు రాజ్యాల అధినేతలతో పాటు భద్రతామండలి సభ్యులలో ఇందుకు (పశ్చిమాసియా సమస్యలకు) సంబంధించిన అరబ్ ప్రభుత్వాల ప్రతినిధులుకూడా పాల్గొనడం అవసరమని వేర చెప్పనక్కర్లేదు.

భద్రతామండలి సమావేశం ఏ దేనిన జరిపితే బాగుంటుందో, భారతప్రభుత్వం సాధ్యమైనంతత్వరలో తమ అభిప్రాయం తెలియజేయాలని సోవియట్ ప్రభుత్వం కోరుతోంది. మామటుకు మేం జూలై 28 న్యూయార్క్‌లో ఈ సమావేశం జరపాలని సూచిస్తున్నాం.

మండలి వ్యవహారంలో పాల్గొన్నటయితే భారతదేశం, పశ్చిమాసియాలో సంఘర్షణ ప్రమాదాన్ని, ప్రపంచ శాంతికి ముప్పును నివారించడంలో తోడ్పడగలదని మా నమ్మకం."

కృష్చేవ్.

మాస్కో జూలై 23.

భారతదేశాన్ని ఆహ్వానించాలి

శ్రీ కృష్చేవ్, శ్రీ ఐసెన్‌హోవర్‌కు వ్రాసిన లేఖలో భద్రతామండలి ప్రత్యేక సమావేశానికి భారతదేశాన్ని ఆహ్వానించడం అవసరమని స్పష్టంచేశారు.

"అగ్రరాజ్యాధి నేతలతో జరిగే భద్రతామండలి ప్రత్యేక సమావేశంలో మామూలు విషయాలుగాక అసాధారణ ప్రాధాన్యం గల సమస్యలు చర్చకు వస్తాయిగాబట్టి ఆసియాలోని పెద్ద దేశాలలో ఒకటై, శాంతికోసం కృషి చేసే దేశంగా సర్వజన ఆదరంపొందిన భారతదేశాన్నికూడా ఈ చర్చలకు ఆహ్వానించడం ఉపయోగంగా ఉంటుందని సోవియట్ ప్రభుత్వం భావిస్తోంది"

శాంతిరక్షణకై జరూరుగా చర్యలు తీసుకోవడం అవసరం గాబట్టి, ప్రస్తుత పరిస్థితిలో అధినేతల సమావేశం ఏవిధంగా జరుగుతోందన్నది ప్రధానం గాదు. సమీప ప్రాచ్యంలోనూ పశ్చిమాసియాలోనూ శాంతి నెలకొనడానికి, అంతర్జాతీయ ఉద్రిక్తతలు ఉపశమించడానికి సాధ్యమైనంత త్వరగా న్యాయమైన పరిష్కారం కుదిరేందుకు అధినేతలు సమావేశమవడం ముఖ్యంగా తోస్తున్నది"

భారత ప్రధాని నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, ఫ్రెంచి ప్రధాని డిగాలీ, మీ ఉత్తరం ధోరణిబట్టి మీరు, మండలి ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి అంగీకరించారు గాబట్టి, సోవియట్ ప్రధానమంత్రి కూడా ఈ సమావేశానికి వస్తారు" అని ఈ లేఖలో వివరించారు.

"ఈ ఐదు రాజ్యాల అధినేతలతో బాటు, భద్రతామండలి చర్చలకు, అరబ్ ప్రభుత్వాలను కూడా ఆహ్వానించాలన్నది తెలిసిన విషయమే".

బ్రిటిష్, ఫ్రెంచి ప్రధానులకు శ్రీ కృష్చేవ్ ఇంచుమించు ఇదేమాదిరి లేఖలు వ్రాశారు.

మండలి ప్రత్యేక సమావేశంయొక్క పరమార్థం, ఏదో విధంగా ఒప్పందం కుదుర్చుకోడమేగాని, ఓటింగ్ ద్వారా అభిప్రాయభేదాలను తేల్చుకోవడం గాదని కృష్చేవ్ స్పష్టంచేశారు.

ఒక వైపున మండలి సమావేశంలో పాల్గొంటూనే, మరొవైపున, రాజ్యాధి నేతలు అనధికార హోదాలో సమావేశాలు జరపుతూ ఉండాలనికూడా సోవియట్ ప్రధాని సూచించినట్లు తెలిసింది.

రష్యా సూచన అంతర్గం

(1 వ పేజీ తరువాయి)

చేసుకొన్న తరువాతగాని ఏ అభిప్రాయమూ చెప్పమని ప్రధానికార్యాలయాధికారులు చెప్పారు.

భద్రతా మండలిలో అధినాయక సమావేశం సూచిస్తు బ్రిటన్ పంపిన ప్రతిపాదనను శ్రీ కృష్చేవ్ అంగీకరించడంగాను, ఇది ఇంతో ఎగుడు (ప్రశంసాదన చేయవలసినదని ఫ్రెంచి రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ప్రపంచయుద్ధం వస్తుందన్న భయం వల్లనే, శ్రీ కృష్చేవ్ ఇంతజరూరుగా ప్రత్యుత్తరం పంపారు అని ఫ్రెంచి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

జెనీవాలో జరగాలి

పశ్చిమాసియా పరిస్థితిపై అధినేతలతో భద్రతామండలి సమావేశమవడం ఫ్రెంచిప్రధాని డిగాలీకి ఇష్టం లేదని, ప్రధాన కార్యాలయానికి సన్నిహితులైనవారు ఇవాళే చెప్పారు.

అయితే బ్రిటిష్ ప్రధాని నూరవసారు కృష్చేవ్ అంగీకరించి నట్లయితే, ఈవిధంగా సమావేశం జరగాలని అందరూ కోరట్లయితే అప్పుడు ఈ విషయం ఆలోచించడానికి డిగాలీ ఇష్టపడారట.

ఏమైనా మండలి ప్రత్యేక సమావేశం న్యూయార్క్‌లో గాకుండా, ఇంకెక్కడైనా జరగాలని జెనీవాలో జరిగితే బాగుంటుందని ఫ్రాన్స్ అభిప్రాయమని ఈ వర్గాలవారు అన్నారు.

ఆస్ట్రియా, స్విట్జర్లాండ్‌ల ఫక్కీలో లెబనాన్‌ను తటస్థరాజ్యంగా తీయాడు చేసి పశ్చిమాసియా సమస్యను పరిష్కరించాలనే పథకాన్ని కూడా ఫ్రెంచి విదేశాంగశాఖ పరిశీలిస్తోందట.

స్వీడన్ విజ్ఞప్తి

(ప్రపంచ శాంతి రక్షణకు ప్రధానంగా బాధ్యులైన రాజ్యాలు త్వరలో, అగ్రరాజ్యాధి నేతల సమావేశం ఏర్పాటుచేయాలని స్వీడన్ నిన్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లను అర్థించింది.

పరిస్థితి చాలా ప్రమాదభరితంగా ఉంది గాబట్టి, పశ్చిమాసియా సమస్యను శాంతిమార్గంలో పరిష్కరించడం ఉత్తమమని, త్వరలో రాజ్యాధి నేతల సమావేశం జరిగేందుకు ఇతరవిధాలా కూడా ప్రయత్నించాలని, స్వీడన్ కోరింది.

స్వీడన్ ప్రభుత్వం నిన్న, వాషింగ్టన్, లండన్, పారిస్‌లకు ఈవిజ్ఞప్తి పంపింది. ఈ సంగతి రష్యా, భారతప్రభుత్వాలకు, సమితి ప్రధాన కార్యదర్శికి తెలియపరచింది.

జీవితంనుంచి నేర్చుకున్న పాఠం

(4 వ పేజీ తరువాయి)

శిశువుల యొక్క అదుపులో వుంటుంది. వారసత్వంవలన, పెంపకంవలన, యితరమైన సాంఘిక సంబంధమైన ఒత్తిడుల వలన ఏర్పడిన హద్దులమధ్య మనం పని చేస్తూ వుంటాము. అందుచేత ఫలితాన్ని పొందే మనపామర్థ్యంకూడా పరిమితమై వుంటుంది. ఈ హద్దులమధ్యమాత్రమే మనం పనిచేయగలుగుతూ వుంటాము. అయితే యీ హద్దులను దాటడానికి (ప్రయత్నం చేయకూడదని నేను చెప్పలేదు. మీరు అధిగమింద గలిగినట్లయితే తప్పకుండా పైన వివరించిన ఆ హద్దులను అధిగమిందండి. కాని మనపామర్థ్యానికి అనుగుణంగానే మనం సాధించే విజయం కూడా వుంటుంది. ఈ విస్పష్టమైన విషయాన్ని మనం (గహించదగలిగినట్లయితే, చాలా మట్టుకు మనకు భేదం తగ్గిపోతుంది. మన శక్తికంచన లేకుండా మనకర్తవ్యాన్ని నిర్వహించడమే మనకు విధి అని తెలుసుకుంటాము. ఆ అవధి తీరిన తర్వాతి మన కర్తవ్యం తీరిపోతుంది. ఫలితాన్నిగురించి మనం మఱచిపోవాలి. మనంఆశించిన (ప్రకారం ఫలితం సిద్ధించినట్లయితే, మన (ప్రయత్నంలో మనం విజయం సాధించామన్నమాట. ఒకప్పుడు మన మనుకున్న (ప్రకారం ఫలితం చేకూర్చుకోలేక పోయినా శక్తికంచన లేకుండా మనం ఒకపని చేసినపక్షంలో మనం ఆ కార్యనిర్వహణలో ఓటమిని పొందలేదనే చెప్పవలసి వుంటుంది. జీవితం మనం ఆనందదాయకంగా గడపాలంటే, ఆ ఉత్కృష్టమైన ఆనందం దీక్షతో కొనసాగించే కార్యనిర్వహణలోనే వుంటుందికాని ఆశయసిద్ధిలో మాత్రమే లేదు.

[భవాన్స్ జర్నల్‌లో జూన్ 15 వ తేదీన వెలువడిన ఆంగ్లవ్యాసమునకు అనువాదము.]

కౌలుదారుల సమస్యలు

ప్రభుత్వానికి రత్నసభాపతి విజ్ఞప్తి

ప్రొద్దుటూరు, జూలై 22: జిలా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు నిన్న పురపాలక ఆస్పత్రివద్ద నిన్న బహిరంగసభిజరిగింది. శ్రీ పైడి మర్రి వెంకట సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల పరస్పర విరుద్ధ వైఖరులను విమర్శించారు. శ్రీ ఆర్. దండ్ర ఓబులరెడ్డి (ప్రసంగిస్తూ (ప్రతిపక్ష సభ్యులను సంప్రతించకుండా బిలులు రూపొందించి పార్టీ బలంతో ఆమోదింప జేయడం, (ప్రజాస్వామికం కాదన్నారు. శ్రీ బి. రత్నసభాపతి ఉపన్యసిస్తూ కౌలు దారుల, పాలుదారుల, వ్యవసాయకూలీల, సమస్యలు బిలులో పొందుపరచనిదే, భూసంస్కరణలు ఫలించవని చెప్పారు. పరిశ్రమలు పెట్టుబడిదారుల చేతిలో ఉండటంవల్ల అభివృద్ధి జరగడంలేదనీ, అది జరిగితేగాని నిరుద్యోగ సమస్య పరిష్కారం గాదనీ అన్నారు. గరిష్ఠ (ప్రమాణం నిర్ణయంలో ఆదాయముచే ఆధారంగా తీసుకుంటే భూ పరిమితి తేలదని, స్థిరమును ఆధారంగా తీసుకోవాలని కోరారు. ఇప్పటి బిల్లువల లక్ష్యం నెరవేరదని నూచించారు.

శ్రీ వెంకటేశ్వరరావు దంపతులు బుర్రకథ చెప్పారు.

రేవు కార్మికుల ఉద్యోగనిబంధనలు

నిరాశకు తావులేదని ప్రభుత్వవర్గాల భావం

న్యూఢిల్లీ, జూలై 23: (ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనుగురించి, భారతి రేవు, డాక్ కార్మికుల సమాఖ్య, నిన్నటితీర్మానంలో వ్యక్తంచేసినట్లు, అసంతృప్తి నెందటానికి తగినంత కారణంలేదని (ప్రభుత్వవర్గాలు స్పష్టం చేశాయి.

చౌదరిసంఘం చేసిన సిఫారసులలో (జాలుగింట మూడువంతులు) (ప్రభుత్వం ఆమోదించిందనీ, వేతన నిర్ణాయకసంఘం దార్యాపు జరుపవలసి ఉన్న వాటినిమాత్రం యిప్పుడు పరిశీలించే వీలు లేదనీ యీ వర్గాలవారు అన్నారు.

సమాఖ్య దృక్పథాలను మన్నించేటంతవరకూ కూడా (ప్రభుత్వం వెళ్ళిందంటూ, అయినప్పటికీ, యింకా అందోళనను గురించి మాట్లాడటం దురదృష్టకరమనీ, యీ ఆలోచన కార్మికులకు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదనీ (ప్రభుత్వవర్గాలు వెల్లడిచేశారు.

సమాఖ్యకు (ప్రధానియిచ్చిన హామీలను త్రోసివుచ్చినట్టుగా పరికోడు, అని యీ వర్గాలు తెలిపారు.

ఇవి ఇలా ఉండగా, సమాఖ్య నాయకులు, రవాణాశాఖమంత్రి శ్రీ యస్. కె. పాటిల్‌ను కలుసుకొని, చౌదరీ సంఘం విచారించని అంశాలపై చర్చలు జరిపారు.

చాలావరకు యీ విషయాలు స్థానిక పరిస్థితులకు చెందినవి కావటంవల్ల, వీటినిగురించి రేవు అధికారులతో సంప్రదించవలసినదిగా శ్రీ పాటిల్ సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ అంశాలపై కార్మిక నాయకులతో మాట్లాడవలసిందిగా రేవు అధికారులకు యిదివరకే ఉత్తరువులు వెళ్ళాయి.

(ప్రధానమైన విషయాలు ఏవైనా ఉంటే, వాటిపై చర్చలు జరపటానికి తాను సిద్ధంగా ఉన్నానని, సమాఖ్య నాయకులకు మంత్రి హామీ యిచ్చినట్లుగూడా తెలుస్తున్నది.

ఇకముందు ఏవిధంగా వ్యవహరించవలసింది నిర్ణయించటంకోసం, ఆగస్టు 17 వ యిక్కడ ఒక (ప్రత్యేక సమావేశం జరపాలని సమాఖ్య కార్యవర్గం నిశ్చయించింది.

తీవ్రంగా అందోళన జరపాలని ఆదేశం

(ప్రభుత్వ నిర్ణయాలను పరిశీలించిన మీదట, వీటిని (ప్రభుత్వం తిరిగి పరిశీలించేటట్లు తగు పత్తిడి తీసుకొనిరావటం కోసం, తీవ్రంగా అందోళన జరుపవలసిందిగా సమాఖ్య కార్యవర్గం, తన శాఖలను ఆదేశించింది.

బహుకాలంగా కొనసాగిస్తున్న అందోళన ఫలితంగా స్వల్పంగా లాభం చేకూరినప్పటికీ, (ప్రధానాంశాలమీద (ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు మిక్కిలి నిరాశజనకంగా ఉన్నట్లు, కార్యవర్గం నిన్నటి సమావేశంలో తీర్మానించింది.

దక్షిణభాషా గ్రంథ మండలి కృషి

ప్రముఖుల ప్రశంస

మద్రాస్, జూలై 22: దక్షిణభాషా గ్రంథమండలి ఇంతవరకు 58 గ్రంథములను (ప్రచురించారు. ఈ సంవత్సరాంతంలోగా ఇంకో పంద గ్రంథాలను (ప్రకటించదలచినట్లు మండలి (ప్రకటించారు.

1956 నుండి ఈ సంస్థకు జనరలు మేనేజరుగా వుంటున్న శ్రీ జి. వి. కృపానిధి ఉద్యోగం విరమించినట్లు వారు నిర్వహిస్తున్న పనిని దక్షిణభాషా గ్రంథమండలి కంట్రోలరు మేజరు జి. వి. పాయ్‌కి అప్పగించినట్లు కూడా (ప్రకటించారు.

దక్షిణ భారత (గంథమండలి (గంథము లన్నింటినీ ఒకే (ప్రమాణంలో రెండు (ప్రతులు అచ్చువేశారు. వానివెల ఒకరూపాయినుండి రెండు రూపాయలకు వున్నాయి.

తెలుగులో శ్రీ బుచ్చిబాబు రచించిన "చివరకి మిగిలేది" అనే నవల దాదాపు 4 వేల కాపీలు అమ్ముడయ్యాయి.

శ్రీ జి. వి. కృపానిధి పదవీవిరమణ సందర్భంలో దక్షిణ భాషా (గంథ మండలి ఈ నెల 17 వ తేదీన న్యూ ఉడ్‌లాండ్స్ వద్ద విడ్కోలునిందు చేశారు. శ్రీ కృపానిధి దక్కన్ క్రానికిల్ సంపాదకుడుగా బెంగుళూరు వెళ్లారు.

దక్షిణభాషా (గంథమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులు మాట్లాడుతూ శ్రీ కృపానిధి స్వార్థంలేని కార్యదక్షత పరులని చెప్పారు. ఈ మండలిద్వారా (గంథకర్తలు, (ప్రచురణకర్తలు, విద్యాలయాలు సమాకార సద్భావాలు ఎక్కువ అయినా యన్నారు.

విశ్వవిద్యాలయ విద్యాశాల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ (ప్రసంగిస్తూ సామాన్యపాఠకునికి అందుబాటులో వుండేవిధంగా సరసమైన ధరలకు ఉత్తమ(గంథాల (ప్రచురణకు జరుగుతున్న కృషిని (ప్రశంసించారు. తిరిగి (ప్రతికారచవలో (ప్రవేశిస్తున్నందుకు శ్రీ కృపానిధిని (ప్రశంసించారు.

ఈ సందర్భంగా వచ్చిన వారిలో ఫోర్టు ఫౌండేషనకు చెందిన డాక్టరు డగ్లస్ విన్స్‌టుందర్, మిస్ జానకి రాయ్ సే వున్నారు.

విశ్వజనీన దేవాలయం

బొంబాయిలో త్వరలో నిర్మాణం

బొంబాయి, జూలై 23: అన్ని మతాలవారు, ఆరాధించటానికి వీలుగా, ఒక "విశ్వజనీన దేవాలయం" త్వరలో యిక్కడ ఏర్పాటవుతుంది.

ఈ దేవాలయంలో విగ్రహాలు ఏవీ ఉండవు. వీటికి బదులు వివిధ మతాచార్యుల విగ్రహాలను యిందులో (ప్రతిష్ఠిస్తారు.

ఏ మతస్థుడైనప్పటికీ, తన మతి సాంప్రదాయం (ప్రకారం యిక్కడ (ప్రార్థనాది కార్యాలను జరుపుకోవచ్చును. దాదాపు పెయ్యిమంది పట్టే (ప్రార్థన మందిరాన్ని యిందులో నిర్మిస్తారు.

(ప్రజలవద్దనుంచి విరాళాలను సేకరించటంద్వారా యీ దేవాలయాన్ని నిర్మించాలని, రామకృష్ణ మఠం సంకల్పించింది. ఈ ఆలయ నిర్మాణానికి వాలుగున్నర లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ (ప్రకాశ, (ప్రధాన పోషకుడుగా ఒక సంఘం కూడా ఏర్పాటైంది.

ఒకటవ ఫారంలో విద్యార్థుల ప్రవేశం

ప్రభుత్వానికి పెద్దాపురం మండలి కాంగ్రెసు విజ్ఞప్తి

పెద్దాపురం, జూలై 22: ఈ ఏడాది ఒకటవ ఫారంలో జేరదలచిన విద్యార్థులకు ఇచ్చిన పరీక్షాపత్రాలు వారి హామీకు మించినవిగా వున్నవనీ, జిలాలో నూటికి 10 వంతులుకూడా ఉత్తీర్ణులు కాలేదనీ, పిల్లల తల్లిదండ్రుల కిది చాలా నిరుత్సాహం కలిగించిందనీ గనుక (ప్రభుత్వం జోక్యం కల్పించుకుని సవరణ చేయించాలని మండలి కాంగ్రెసు మొన్న విజ్ఞప్తి చేసింది.

పురపాలక సంఘం నిన్న శ్రీ తిరువెంగళాచారి అధ్యక్షతన సమావేశమై ఇటువంటి తీర్మానమును ఆమోదించింది.

కనకమ్మ చత్రం పాఠశాల ప్రారంభోత్సవం

తిరుత్తని, జూలై 22: కనకమ్మ చత్రం నూతనంగా నెలకొల్పిన జిల్లా బోర్డు ఉన్నత పాఠశాలకు (ప్రధానోపాధ్యాయుడు శ్రీ త్రివిక్రమరావు అధ్యక్షత నిన్న (ప్రారంభోత్సవం జరిగింది.

"బాల (ప్రభ" సంపాదకుడు శ్రీ జి. మునిరత్నం నాయుడు ఈ (ప్రాంతంలోని పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించిన (ప్రభుత్వానికి పాఠశాల ఏర్పాటుకై కృషి చేసిన లోక్‌సభ సభాపతి శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగారుకూ శ్రీ పి. రాజగోపాలనాయుడుకూ, నిరాశాలు ఇచ్చిన దాతలు శ్రీయుతులు వి. గోవింద రాఘవులు నాయుడు, మేనా సంపతిశెట్టి, మేనా సుబ్బాయలుశెట్టి, కె. సి. చెల్లపిళ్లిరాయ శెట్టి (ప్రభృతులకు కృతజ్ఞతలిచ్చారు. పాఠశాలా భవన నిర్మాణానికి సహాయం చేయవలసిందని ఆయన దాతలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె. సి. వెంకట్రాజు పాఠశాల ఏర్పాటుకోసం జరిగిన కృషిని వివరించి వందన సమర్పణం చేశారు.

విజయవాడలో గ్రామ వైద్య శిక్షణ కేంద్రం

గంపలగూడెం, జూలై 21: విజయవాడలో గ్రామ వైద్య శిక్షణకేంద్రం ఏర్పాటు చేయాలనీ, పంచాయతీలలో ఆరోగ్య (ప్రచార కార్యక్రమాలలో ఆయుర్వేద వైద్యులను పాలుపంచుకునేలా నియమించాలని (ప్రభుత్వాన్ని కోరుతూ తిరువూరు తాలూకా ఆయుర్వేద వైద్య మండలి తృతీయ వార్షిక సమావేశంలో తీర్మానించారు. శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తి అధ్యక్షతన వహించారు.

శ్రీ కె. రాజ మోహన్ సభను (ప్రారంభిస్తూ ఒకటి, రెండు నెలలలో ఆయుర్వేద వైద్యుల సమావేశం చేయడం (ప్రారంభమవుతుందని, తెలంగాణాలోని సమావేశాలలో ఆంధ్ర జిల్లాల వారు పాలుపంచుకోవాలని చెప్పారు. అధ్యక్షులు (ప్రసంగిస్తూ మండలి పురోభివృద్ధిని సమీక్షించారు. శ్రీ కె. శ్రీరంగాచార్యులు, శ్రీ డి. నరసింహాచార్యులు, శ్రీ స్వామి చిదానంద సరస్వతీజీ, వేదాశీసులు పఠించారు. శ్రీ శివ ఫలపు సేతుమాధవరావు పతాకోత్సవం చేశారు. జనాబ్ షేక్ బాబూ సాహెబ్ నివేదిక సమర్పించారు.

రెండవరోజు సభకు శ్రీ పెద్దింటి రామమూర్తి అధ్యక్షతన వహించారు. శ్రీ శోభనాచల చక్రవర్తి మూలికా ఔషధ విజ్ఞానంగురించి మాట్లాడారు. శ్రీ గంగరాజు వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి శరీర నిర్మాణశాస్త్రం గురించి ఉపన్యసించారు. శ్రీ అవనిగడ్డ నాగభూషణం, శ్రీ వరదాచార్యులు, శ్రీ కొలిమి వీరరాజు, (ప్రసంగించారు.

(ప్రొద్దుటూరు న్యాయవాది మృతి

ప్రొద్దుటూరు, జూలై 22: (ప్రముఖ న్యాయవాది శ్రీ డి. (క్షమరావు నిన్న ఉదయం మరణించారు.

వీరికి 60 సంవత్సరాల వయస్సు. 5 గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు, భార్య, అన్న ఉన్నారు. (స్వ. వి.)

కేరళప్రభుత్వం బియ్యం కొనుగోలు

బహిరంగ విచారణ ప్రారంభం

ఎర్నాకులం, జూలై 23: ఆంధ్ర నుండి కేరళ (ప్రభుత్వం గత ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కరీదుచేసిన 50 వేల టన్నుల బియ్యం వ్యాపారం గూర్చి న్యాయి పి. టి. రామన్ బహిరంగ విచారణ (ప్రారంభించారు.

(ప్రారంభంలో (ప్రభుత్వం తరఫున అడ్వకేటు జనరలు (శ్రీ కె. వి. సూర్యనారాయణఅయ్యర్ ఈ లావాదేవీకి సంబంధించిన 79 (పశ్నలను దాఖలు చేశారు.

ఈనూనుగోలు విధానమును తెలుసుకునేనిమిత్తం విచారణసంఘం రివిన్యూబోర్డు సహాయ కార్యదర్శి శ్రీ కె. మాధవన్ నాయర్ సాక్ష్యం విన్నారు.

శ్రీ దూధవన్ నాయర్ సాక్ష్యంఇస్తూ కమిషన్ నచ్చిన రాష్ట్రంలోనివర్తకులు బియ్యం సరఫరా చేయటానికి సుముఖంగా లేనందున పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఆహారమంత్రికి పంపిన టెలిగ్రాం ఆధారంగా మదరాసులోని శ్రీ టి. శ్రీరాములు పి. సూర్యనారాయణ కంపెనీ ద్వారా ఖరీదు చేయవలసి వచ్చిందని చెప్పారు.

1957 జూన్ జూలై ఆగస్టు గడ్డు దినాలలో కోటాను పెంచవలసిందిగా ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం సమాధానం ఇవ్వలేదు. ఎక్కువధర ఆశించి ఆంధ్రలోని వర్తకులు సప్లయిలు ఆపుచేసినందున దక్షిణ బియ్యం మండలం ఏర్పాటైన ఉద్దేశ్యం నెరవేరలేదు. కేంద్రం ఇచ్చినకోటా, మామూలుగా వర్తకుల ద్వారా వచ్చేసరుకుతో లోటు పూర్తికాదని గత జూలైలోనే తెలిసింది.

ఆంధ్ర వర్తకుల ధోరణిబట్టి బియ్యం నిల్వచేయటానికి ఇతరమార్గాలను అనుసరించవలసివచ్చింది. బస్తాకు 6 అణాలు లాభం ఇస్తామన్నా స్థానిక వర్తకులకు నచ్చలేదు. ఆందువల ఆంధ్రలో నిజారు ధరకు స్వయంగాకొని బియ్యం బల్వచేయాలని (ప్రభుత్వం నిశ్చయించింది. కేరళ వర్తకులకు ఇవ్వదలచిన లాభం మదరాసు కంపెనీకి కూడా ఇవ్వవచ్చని నేను సూచించాను. మంత్రి అందుకు అంగీకరించి మదరాసుకు టెలిగ్రాం పంపమన్నారు" అని జాయర్ చెప్పాగు.

కోర్టువాయిదా పడేసరికి ఇంకా జాయర్ సాక్ష్యం పూర్తికాలేదు.

(ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ అయిన కాంగ్రెసు శాసన సభాధ్యక్షుడు శ్రీ టి. ఓ. భావా ఆగస్టు సెప్టెంబరులలో మదరాసు కంపెనీ ద్వారా బియ్యం కొనవలసినంత అత్యవసర పరిస్థితి ఏమీ లేదంటూ విచారణ సంఘానికి ఒక వా



ప్రాచ్య పశ్చిమదేశాల ప్రజలు ఒకరి సాంస్కృతిక విలువలను, మరొకరు అవగతం చేసుకోగలిగేందుకు, సమితి విద్యా, సాంస్కృతిక సంస్థ రూపొందించిన పథకానికి భారతదేశం తరఫున పార్లమెంటు సభ్యుడు డా॥ తారాచంద్ అధ్యక్షతన సలహాసంఘం ఏర్పాటయింది. ఈ సంఘం 21 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమైంది.



మణిపూర్ గ్రామాలలో సమాజాభివృద్ధి ఉద్యమం: కాక్చింగ్ అనే గ్రామంలోఉన్న చేనేత కేంద్రం అధ్యాపకురాలినీ ఇద్దరు విద్యార్థినులను చిత్రంలో చూడవచ్చు. మణిపూర్ చేనేత వస్త్రాలు రంగులకు, డిజైన్లకు ప్రసిద్ధి. ఇప్పుడీ పరిశ్రమను పరిరక్షించే ఆర్థిక పునాదులమీద నెలకొల్పటం జరిగింది.

మణిపూర్‌లోని గ్రామీణులు తమ జీవితాలను సమృద్ధివంతంగా చేసుకోగలిగేందుకు సమాజాభివృద్ధి ఉద్యమం తోడ్పడుతోంది. రోజల్లా కష్టపడి పనిచేసి, సాయంత్రం నృత్య, సంగీతాలలో వీరు పాల్గొంటారు.

ఇనుప ఖనిజం ఎగుమతులు

1957 లో లక్ష్యాన్ని మించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 22: 1957 లో 2262 వేల టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేసినట్లు తెలుస్తున్నది. రెండవ ప్రణాళికలో 20 లక్షల ముడి ఇనుమును ఎగుమతి చేయాలని నిర్ణయించారు.

ఈ ఖనిజం ముఖ్యంగా జపాన్, జర్మనీ, చెకోస్లావేకియా, పోలెండ్ దేశాలకు ఎగుమతి అయింది.

ఇందులో నూటికి 59 వంతులు జపానే కొన్నది.

అయిదేళ్లలో 70 లక్షల 20 వేల ఇనుప ఖనిజాన్ని సప్లయి చేయటానికి ప్రభుత్వ వ్యాపారసంస్థ జపాన్ వ్యాపార ప్రతినిధి వరంతో యిదివరకే ఒక ఒడంబడిక కుదుర్చుకొన్నది.

వెనిజులాలో అరెస్టులు

ప్రభుత్వంలో ప్రతిష్టంబనం

వెనిజులా, జూలై 23: వెనిజులా సైన్యంలో కొందరు ప్రభుత్వాన్ని తోసివేదామని ప్రయత్నిస్తున్నారనే అనుమానంతో ప్రస్తుతం అధికారంలో వున్నవారు అధ్యక్షుడు అడ్మిరల్ వాల్టర్ వెలాస్కో రజాబల్ కొంతమంది సేనా నాయకులను అరెస్టు చేయించి, జనరల్ కాస్ట్రోలియానోను రక్షణమంత్రి పదవినుంచి తొలగించి, కర్నల్ పెడ్రో జోస్ క్వెవెడోను ఆ పదవిలో నియమించాడు.

జనరల్ లియోనార్‌తాను అధ్యక్షుని ఉత్తర్వులను పాటించనని, రక్షణశాఖ కార్యాలయంలో నే వుండి ఎవరు లోపలకురాకుండా అడుగులు పెటుకూర్చున్నాడు. ఇంకా అయన అక్కడే వున్నాడు.

ఆ తర్వాత ప్రభుత్వం అయనతో కూర్చుడానికి ఇష్టగు ప్రధాన పైనికోద్యోగులను పంపించింది.

ఇతరులతో గూడా తాము సమాలోచనలు జరుపుతున్నట్లు అధ్యక్షుడు శ్రీ వాల్ జాబిల్ ప్రకటించారు.

మద్రాసులోని అమెరికా సమాచార గ్రంథాలయంలో ఏర్పాటైన "వర్క్స్ ఆఫ్ పీస్" ప్రదర్శనను నగరపాలక సంఘాధ్యక్షురాలు శ్రీమతి చెరియన్ 21 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. అమెరికన్ కౌన్సిల్ జనరల్ డా॥ థామస్ డబ్ల్యు. సిమాన్స్‌ను, శ్రీమతి సిమాన్స్‌ను కూడా చిత్రంలో చూడవచ్చు.

దాల్మియా అభియోగం

వారొయిద్దరు సాక్షుల విచారణ

న్యూఢిల్లీ, జూలై 22: సేఠ్ రామకృష్ణ దాల్మియా మరో ఎనిమిది మందిపై నడుస్తున్న అభియోగంలో ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. ఖన్నా యివాళ యింకో యిద్దరు సాక్షులను విచారించారు.

వీరు భారత భీమాకంపెనీ గుమాస్తా శ్రీ కాశ్మీర్ లాల్, కంపెనీ జనరల్ మేనేజర్ వద్ద లోగడ పర్సనల్ అసిస్టెంట్ గా ఉన్న శ్రీ బాబూరామ్.

శ్రీ బాబూరామ్, కంపెనీ డైరెక్టర్ మండలి సమావేశాల కార్యకలాపాలను వ్రాస్తు ఉండేవారు.

భారత్ భీమాకంపెనీ కార్యదర్శి శ్రీ రఘువీర్ రామ్ వాజ్పాయ్‌ని కూడ సమోదు చేస్తారని భావిస్తున్నారు.

కాలువ నీటి వివాదం

బ్యాంకు ఉపాధ్యక్షునితో భారత ప్రతినిధుల చర్చలు

లండన్, జూలై 22: కాలువ నీటి వివాదంపై చర్చలు జరపటం కోసం ఇక్కడికి వచ్చిన భారత ప్రతినిధులు నిన్న ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ ఇలిఫ్‌ను కలుసుకొని సంభాషించారు. ఈ వివాదంలో ఒక పరిష్కారాన్ని సాధించటంకోసం బ్యాంకు తన పలుకుబడిని వినియోగించి కృషి సాగిస్తున్నది.

కరాచీ వెళ్లిపోయే ముందు పాకిస్తాన్ ప్రతినిధివర్గం రూపొందించిన ప్రతిపాదనలపై, భారత ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని నిన్నటి సమావేశంలో వెల్లడించినట్లు అభిజ్ఞవర్గాలు తెలియజేశారు.

స్త్రీ ఆత్మహత్య

ఒంగోలు, జూలై 22: ఉం. వెంకట సుబ్బమ్మ అనే స్త్రీ నూతిలో దుమికి చనిపోయింది. పోలీసులు పంచాయితీ జరిపారు. (స్వ. వి.)

ధరల నిర్ణాయక సంఘం

ఏర్పాటుచేయాలని సూచన

హైదరాబాదు, జూలై 23: వ్యవసాయోత్పత్తుల ధరలు ఇకముందు విపరీతంగా పెరగడాన్ని అరికట్టేందుకు రాష్ట్ర వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణాయక సంఘాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య సూచించింది. ప్రభుత్వం రూపొందించే ధరల విధానాన్ని బలపరుస్తామని హామీ ఇచ్చారు. అయితే తాను పండించే పంటకు ఎంతో ఆదాయం వచ్చేదీ రైతుకు కొంతకు కొంతగానైనా ముందుగా తెలియడానికి వీలుగా విత్తులుచల్లే రోజులలోనే అవసర అహార ధాన్యాలన్నింటిని గరిష్ట, కనిష్ట ధరలను ప్రకటించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఇట్లా ముందుగా ధరలను ప్రకటిస్తే వ్యాపారస్తులు నిగ్రహంతో వ్యవహరించే వీలు ఉంటుంది. రైతులకు కూడా ఉత్సాహంగా ఉంటుందని ప్రకటనలో వివరించారు.

దక్షిణప్రాంత మండలి

సెప్టెంబరులో సమావేశం

హైదరాబాదు, జూలై 23: దక్షిణ ప్రాంతమండలి ఈసారి సమావేశం సెప్టెంబరులో జరుగుతుందని తెలిసింది. దక్షిణభారతంలోని రాష్ట్రాలన్నింటికీ కలిపి ఉమ్మడి పోలీసుదళాన్ని ఏర్పాటు చేసే వ్యవహారం ఆ సమావేశంలో చర్చకు వస్తుంది. ఈ ప్రతిపాదనను పరిశీలించడానికి వ్యవధి కావాలని కిందటి సమావేశంలో కేరళప్రభుత్వం కోరింది

దక్షిణప్రాంత మండలి ఉపాధ్యక్ష పదవి బాధ్యతలను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కార్యదర్శి పదవి బాధ్యతలను రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్ స్వీకరించారు. దక్షిణప్రాంతమండలికి సహాయ వ్యవహారాలమంత్రి పండిత గోవింద వల్లభపంత్ అధ్యక్షుడు.

ఉపాధ్యక్షుడు, కార్యదర్శుల పదవులు మాత్రం ఏడాదికొక్క రాష్ట్రానికి చొప్పున దక్షిణాపథంలోని రాష్ట్రాల మధ్య మారుతూండాలని ఏర్పాటు చేసుకున్నారు. ఆయే ర్పాటు ప్రకారం జూలై 10 దాకా మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ఉపాధ్యక్షుడుగానూ, ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యదర్శిగానూ వ్యవహరించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వంతు వచ్చింది. ఈ సారి కేరళకు అవకాశం వస్తుంది.

దేశంలో గృహవసతి స్థితి

1961 జనాభా లెఖలతో సేకరణ

న్యూఢిల్లీ, జూలై 22: 1961 జనాభా లెఖలతోపాటు దేశంలో గృహవసతికి సంబంధించిన భోగట్టానుకూడా సేకరించాలని జాతీయ భవనాలసంస్థ నిశ్చయించారు. రాష్ట్రాలలోని గణాంక శాఖలద్వారా ఈ వివరాలను సంగ్రహించటానికి ఈ సంస్థ చర్యలు తీసుకుంటోంది.

న్యూఢిల్లీ ప్రభుత్వవాడలలో రెండు గదుల ఇళ్ళలో వుంటున్నవారి జీవన పద్ధతులనుగూర్చికూడా సమూనా పరిశీలన జరిపించదలచారు.

ఆగస్టు 15 న జీతంతో శెలవు

పారిశ్రామిక సంస్థలకు సూచన

న్యూఢిల్లీ, జులై 22: ఆగస్టు 15 ను జాతీయ శెలవుదినముగా ప్రకటించి, ఆరోజు జీతంతో శెలవు ఇవ్వాలని పారిశ్రామిక సంస్థలకు భారత ప్రభుత్వం వుత్తర్వు చేశారు.

కార్మికుల స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనుటకు వీలుగా ఇతర యజమానులుకూడా ఆరోజున సెలవు ఇస్తారని భారతప్రభుత్వం ఆశిస్తోంది.

వేల్పూరులో ఇద్దరు గజదొంగల అరెస్టు

రు 2 వేలు విలువచేసే నగల స్వాధీనం

భీమవరం, జూలై 19: తాలూకా పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. నాగేశ్వరరావు వేల్పూరుగ్రామంలో లంకాడి రాములు, ఉండ్రాజవరపు భాస్కరరావు అనే ఇద్దరు గజదొంగలను అరెస్టు చేసి, వారివద్ద సుమారు రు 2 వేలు విలువచేసే ఆభరణాలను, వస్త్రాలను స్వాధీనపరుచుకున్నారు.

ఈ దొంగలిద్దరూ కలసి ఇంతవరకు అనేక ఇళ్లలో దోపిడీ చేశారట. పరకాపురం పోలీసు ఆసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ రంగయ్యనాయుడు, భీమవరం ఇన్‌స్పెక్టరు శ్రీ నాయుడు కూడా వేల్పూరు వెళ్లారు. (స్వ. వి.)

దావోదరలోయ కార్పొరేషన్‌కు అప్పు

ప్రపంచబ్యాంకుచే 250 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ, జులై 23: దామోదర లోయ కార్పొరేషన్‌కు, విద్యుత్ప్రసరణ చిక్కులను తీర్చుకోడానికి, ప్రపంచ బ్యాంకు 250 లక్షల డాలర్ల అప్పును మంజూరుచేసింది.

మద్రాస్ - సెలెక్టులో
25-7-58 నుండి ప్రారంభము
మ॥ 8, 6.15, & 9.30 గం. లకు
సత్యేన్ టోస్ వారి
ఏక్ గాంవ్ - కి - కహాని
నిరూపారాయ్, అభిజిత్ చారి, మూలా సిన్హా, రాజీత్ మహమ్మద్, బిపిన్‌గుప్త, ఐ. ఎస్. జోహార్, ధూమల్ పట్టించినది.
సంగీతం: సలీల్ చౌధరి.

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు: శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్, విజయవాడ, సికిందరాబాద్, గుంతకల్లు, మద్రాసు.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.

సాంస్కృతిక సంబంధాలు

సమితి వైజ్ఞానిక సంస్థ సూచన

న్యూఢిల్లీ, జూలై 22: ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతీ సమన్వయ కార్యక్రమం కట్టుదిట్టంగా అమలు జరుగుటకు ఆసియాలో ఒక ప్రాంతీయ కేంద్రం ఏర్పాటుచేయాలని విశ్వరాజ్య సమితి వైజ్ఞానికసంస్థ తాలూకు జాతీయ సలహాసంఘం ఒకసూచన చేశారు.

ఈ సంఘం నిన్న డాక్టరు తారాచంద్ అధ్యక్షతన సమావేశమై ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతీ సమన్వయ కార్యక్రమమును విశదీకరించటం అవసరం అని భావించారు.

1959-60 సంవత్సర కార్యక్రమం ముసాయిదాను చర్చించి అనేక ముఖ్యమైన కార్యక్రమాలు జరుగవలసివున్నందున దీనికి కేటాయింపును ఎక్కువ చేయాలన్నారు.

ఈ ముసాయిదాలో, పాఠ్య పరికరాల వుత్పత్తి, పాఠ్యక్రమాల అభివృద్ధి, విశ్వ విద్యాలయాల పాత్రి లాంటి కార్యక్రమాలు వున్నాయి.

భారతదేశంలో ఒక ఫిలిం గ్రంథాలయాన్ని ఏర్పాటుచేయాలని కూడా సలహాసంఘం సూచించారు. భారతీ ప్రాచీన రచనలను విదేశ భాషలలోకి తర్జుమా చేసేపనిని పట్టుదలగా కొనసాగించాలనీ, ప్రతి విశ్వవిద్యాలయ కేంద్రంలో వివిధ రంగాలలోని పండితులతో చిన్న సంఘాలను ఏర్పాటు చేయాలనీ, ప్రతి విశ్వవిద్యాలయంలో ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతీ సమన్వయంపై గోష్ఠులను ఏర్పాటు చేయాలనికూడా సలహాసంఘం సిఫార్సు చేశారు.

ఈ కార్యక్రమానికి పత్రికలు, ఫిలిములు, రేడియోలను వినియోగించే విషయంలో వివరంగా కార్యక్రమం తయారు చేయవలసిందిగా సమాచార శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కర్మధ్యానిని కోరారు.

దేశంలో గృహవసతి స్థితి

1961 జనాభా లెఖలతో సేకరణ

న్యూఢిల్లీ, జూలై 22: 1961 జనాభా లెఖలతోపాటు దేశంలో గృహవసతికి సంబంధించిన భోగట్టానుకూడా సేకరించాలని జాతీయ భవనాలసంస్థ నిశ్చయించారు. రాష్ట్రాలలోని గణాంక శాఖలద్వారా ఈ వివరాలను సంగ్రహించటానికి ఈ సంస్థ చర్యలు తీసుకుంటోంది.

న్యూఢిల్లీ ప్రభుత్వవాడలలో రెండు గదుల ఇళ్ళలో వుంటున్నవారి జీవన పద్ధతులనుగూర్చికూడా సమూనా పరిశీలన జరిపించదలచారు.

ఆగస్టు 15 న జీతంతో శెలవు

పారిశ్రామిక సంస్థలకు సూచన

న్యూఢిల్లీ, జులై 22: ఆగస్టు 15 ను జాతీయ శెలవుదినముగా ప్రకటించి, ఆరోజు జీతంతో శెలవు ఇవ్వాలని పారిశ్రామిక సంస్థలకు భారత ప్రభుత్వం వుత్తర్వు చేశారు.

కార్మికుల స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనుటకు వీలుగా ఇతర యజమానులుకూడా ఆరోజున సెలవు ఇస్తారని భారతప్రభుత్వం ఆశిస్తోంది.

వేల్పూరులో ఇద్దరు గజదొంగల అరెస్టు

రు 2 వేలు విలువచేసే నగల స్వాధీనం

భీమవరం, జూలై 19: తాలూకా పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. నాగేశ్వరరావు వేల్పూరుగ్రామంలో లంకాడి రాములు, ఉండ్రాజవరపు భాస్కరరావు అనే ఇద్దరు గజదొంగలను అరెస్టు చేసి, వారివద్ద సుమారు రు 2 వేలు విలువచేసే ఆభరణాలను, వస్త్రాలను స్వాధీనపరుచుకున్నారు.

ఈ దొంగలిద్దరూ కలసి ఇంతవరకు అనేక ఇళ్లలో దోపిడీ చేశారట. పరకాపురం పోలీసు ఆసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ రంగయ్యనాయుడు, భీమవరం ఇన్‌స్పెక్టరు శ్రీ నాయుడు కూడా వేల్పూరు వెళ్లారు. (స్వ. వి.)